Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 87 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 5 - 10 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# సోషల్ మీడియా ట్రోల్స్‌తో జన్‌నాయక్‌లు కాలేరు.. రాహుల్‌పై మోదీ విసుర్లు




**న్యూఢిల్లీ:** బీహార్ విద్యా వ్యవస్థలో గణనీయమైన మార్పులు తీసుకు వచ్చిన ఘనత ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఎన్డీయే ప్రభుత్వానికి దక్కుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆర్జేడీ-కాంగ్రెస్ హయాంలో విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. నైపుణ్యాలు, నూతన ఆవిష్కరణలతో దేశాన్ని ముందుకు నడిపించే యువశక్తిని సన్నద్ధం చేసేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. సోషల్ మీడియా ట్రోల్స్‌తో ఎవరూ 'జన్‌నాయక్' కాలేరని, ప్రజల ప్రేమాభిమానాలు, గౌరవం చూరగొంటేనే అది సాధ్యమని పరోక్షంగా రాహుల్‌గాంధీపై విమర్శలు గుప్పించారు. రూ. 62,000 కోట్ల విలువైన విద్యా ప్రాజెక్టులను ప్రధానమంత్రి బుధవారంనాడిక్కడ నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, బీహార్‌లో నేడు మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలను పునర్నిర్మిస్తూ, ఉన్నత విద్యా సంస్థలను విస్తరిస్తూ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోందన్నారు. ఆర్జేడీ హయాంలో విద్యావకాశాలు లేక ప్రజలు వలసల బాట పట్టేవారని, లెక్కకు మిక్కిలిగా కుటుంబాలు తమ పిల్లలను చదువుల కోసం, పనుల కోసం ఇతర రాష్ట్రాలకు పంపేవారని చెప్పారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఓబీసీల ఆరాధ్యదైవం జననాయక్ కర్పూరి ఠాకూర్ వారసత్వాన్ని ఆపాదించుకునేందుకు కొందరు నేతలు ప్రయత్నిస్తున్నారని, సోషల్ మీడియా ట్రోల్స్‌తో ఎవరూ జన్‌నాయక్‌లు కాలేరని, ప్రజల మనస్సులో స్థిరమైన ముద్ర వేసుకున్న నేతలకే ఆ పేరు చెల్లుతుందని అన్నారు. గత ఏడాది కర్పూరి ఠాకూర్‌కు తమ ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో గౌరవించుకుందని, సామాజిక న్యాయం, విద్య ద్వారా సాధికారతకు పాటుపడిన కర్పూరి ఠాకూర్ పేరు చిరస్థాయిగా నిలిపేందుకు బీహార్‌లో జన్ నాయక్ కర్పూర్ ఠాకూర్ స్కిల్ యూనివర్శిటీని ప్రారంభించామని చెప్పారు.

**రూ.62,000 కోట్లతో..**

ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం-సేతు పథకాన్ని ప్రధాని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్య, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందని చెప్పారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 1,000 ప్రభుత్వ ఐటీఐలను అప్‌గ్రేడ్ చేస్తారు. బీహార్‌లో 'ముఖ్యమంత్రి నిశ్చయ్ స్వయం సహాయతా భట్ట యోజన'ను కూడా ప్రధాని ప్రారంభించారు. ఈ పథకం కింద సుమారు 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు ఉచిత స్కిల్ ట్రైనింగ్‌తో పాటు రెండేళ్ల పాటు రూ. 1,000 చొప్పున అలవెన్స్ ఇస్తారు. రీడిజైన్డ్ బీహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను కూడా ప్రధాని ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ పథకం కింద విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసం కోసం రూ. 4 లక్షల వరకూ వడ్డీలేని విద్యా రుణాలు ఇస్తారు.

**ఐదేళ్లలో రెట్టింపు ఉపాధి**

బీహార్ ప్రభుత్వం గత రెండు దశాబ్దాల్లో కల్పించిన ఉద్యోగావకాశాలకు రెట్టింపు ఉద్యోగావకాశాలు రాబోయే ఐదేళ్లలో కల్పించనున్నట్టు ప్రధాని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికే 10 లక్షల శాశ్వత ఉద్యోగాలు, 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించినట్టు తెలిపారు. బీహార్ ప్రభుత్వం కల్పిస్తున్న పలు పథకాలు, ముఖ్యంగా విద్య, స్కిల్ డవలప్‌మెంట్ అవకాశాలను యువత ఉపయోగించుకుని తమ జీవితాలను, భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు.

# ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం అండగా ఉంటుంది : సీఎం చంద్రబాబు



**అమరావతి, (రాజధాని వార్తలు):** 2024 ఎన్నికలు తన చరిత్రలో ఎప్పుడూ చూడలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సూపర్ సిక్స్ ద్వారా దేశంలో ఎక్కడా ఇవ్వనన్ని సంక్షేమ పథకాలు ఇచ్చిన రాష్ట్రం ఏపీ అని ఉద్ఘాటించారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు సీఎం చంద్రబాబు. సెల్‌ఫోన్లు చూసుకొండి డబ్బులు వచ్చాయా.. చూసుకున్నారా.. కన్ఫర్మేషన్ మెసేజ్‌లు అందుకున్నారా..అని సీఎం ఆటో డ్రైవర్లని అడిగారు. అవును రూ. 15 వేలు వచ్చాయని ఆటోడ్రైవర్లు సీఎంకు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి నారా లోకేష్‌లు, కూటమి నేతలు, ఆటో డ్రైవర్లు భారీగా పాల్గొన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. అవినీతి లేకుండా పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్ల ఖాతాల్లో రూ. 15 వేలు చొప్పున జమ చేస్తున్నామని ప్రకటించారు. వైసీపీ హయాంలో ఆటో డ్రైవర్లు ఎంతో ఇబ్బంది పడ్డారని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి వచ్చేనాటికి వ్యవస్థలన్నీ అగమ్యగోచరమని తెలిపారు సీఎం చంద్రబాబు.

**పాలనను గాడిలో పెడుతున్నాం..**

ఒక్కో వ్యవస్థను చక్కబెడుతూ పాలనను గాడిలో పెడుతున్నామని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చాకే రోడ్లు బాగుచేశామని వివరించారు. స్త్రీశక్తికి ముందే ఆటో డ్రైవర్ల గురించి ఆలోచించామని తెలిపారు. ఆటో డ్రైవర్లకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మాటిచ్చారు. పేదల ఆరోగ్యం కాపాడే బాధ్యత తీసుకుంటామని వెల్లడించారు. యునివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్‌తో అందరినీ ఆదుకుంటామని తెలిపారు. రూ. 25 లక్షల వరకు హెల్త్ పాలసీ వర్తించేలా చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఉద్ఘాటించారు. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చామని నొక్కిచెప్పారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 750 సేవలు నేరుగా అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**ఆటో డ్రైవర్‌ల పండుగ..**

'ఓజీ సినిమా చూశారు..దసరా పండుగ చేసుకున్నారు. విజయవాడ ఫెస్టివల్ చాలా బాగా జరిగింది. ఈరోజు ఆటో డ్రైవర్‌ల పండుగలో ఉన్నాం. ఆయుధ పూజ తరహాలో వాహన పూజ చేశారు. ఆటో డ్రైవర్లు పేమెంట్లు అన్ని సెల్‌ఫోన్ ద్వారానే చేస్తున్నారు. ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేదు.. చెప్పిన రోజు చెప్పినట్లుగా పనిచేసే ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం. ఆటోడ్రైవర్లకు ఎన్నో కష్టాలు ఉన్నాయి...రోడ్లు అన్ని అధ్వానంగా ఉన్నాయి. నేను, పవన్ కల్యాణ్, బీజేపీ కలిసి ఎన్డీఏ కూటమిని గెలిపించాలని పిలుపు ఇచ్చాం. 94 శాతం స్ట్రైయిక్ రేటు వచ్చింది. రానున్న రోజుల్లో ఈ స్ట్రైయిక్ రేటు పెరగాలి. 16 నెలల క్రితం అంతా అగమ్యగోచరం. రాత్రి, పగలు ఆలోచించాం. ఏపీని కాపాడటానికి ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వచ్చాం. చరిత్రలో ఎప్పుడైనా ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు చూశారా. 175 నియోజకవర్గాలల్లో ఆటో డ్రైవర్‌ల పండుగ జరుగుతోంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఎన్నికల సన్నద్ధతను సమీక్షించిన ఈసీ.. 12 రాజకీయ పార్టీలతో భేటీ

**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఎన్నికల సన్నద్ధతపై రెండ్రోజుల పాటు అధికారులతో సమీక్షించేందుకు ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు వివేక్ జోషి, ఎస్ఎస్ సంధు శనివారం ఉదయం పాట్నా చేరుకున్నారు. తాజ్ హోటల్‌లో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్నారు.

**12 పార్టీల ప్రతినిధులతో..**

సీఈసీ జ్ఞానేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈసీఐ సీనియర్ అధికారులు, బిహార్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి వినోద్ గుంజ్యాల్ పాల్గొన్నారు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన 12 రాజకీయాల పార్టీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణపై వారి అభిప్రాయలను ఈసీఐ అడిగి తెలుసుకున్నారు.

**ఒకే విడతలో ఎన్నికలకు జేడీయూ విజ్ఞప్తి**

రాష్ట్రంలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించాలని తాము కోరినట్టు జేడీ(యూ) ఎంపీ సంజయ్ ఝా తెలిపారు. బిహార్‌లో శాంతిభద్రతల సమస్య కానీ, నక్సల్స్ సమస్య కానీ లేవనీ, మహారాష్ట్రలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించిన తరహాలోనే బిహార్‌లోనూ ఎన్నికలు నిర్వహించాలని సమావేశంలో కోరామన్నారు. కాగా, ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ సహకారం అందించాలని అఖిలపక్ష సమావేశంలో ఎన్నికల కమిషన్ కోరింది. మతసామరస్యం,



పరస్పర గౌరవం చాటుకుంటూ ఎన్నికల పండుగలో పాల్గొనాలని, ప్రతి బూత్‌లోనూ పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించింది. ఓటర్ల జాబితా సవరణకు కమిషన్ తీసుకున్న చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు గరిష్ట ఓటర్ల సంఖ్య 1,200గా కమిషన్ నిర్ణయించడాన్ని స్వాగతించారు. ఛాత్ పండుగ పూర్తయిన తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, ఇందువల్ల ఎక్కువ మంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని కమిషన్‌కు తెలిపారు. సాధ్యమైనంత తక్కువ విడతల్లో ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఈనెల 6 లేదా 7వ తేదీన ఎన్నికల కమిషన్ అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

# సూపర్ సిక్స్ పథకాలు.. సూపర్ సక్సెస్ : సోమిరెడ్డి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జిల్లాలోని ముత్తుకూరు మండలం ఏపీ జెన్కో రోడ్డు సెంటర్ నుంచి ముత్తుకూరు వరకు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఆపై ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లకు చెక్కును అందజేశారు ఎమ్మెల్యే. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ సక్సెస్ చేసిందని అన్నారు. ఆటో డ్రైవర్ల కొరకు ప్రత్యేకంగా ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 2,651 లబ్ధిదారులకు 3.97 కోట్లు అందించడం జరిగిందన్నారు. వైసీపీ హయాంతో పోలిస్తే పెరిగిన లబ్ధిదారులు జిల్లాలో 18902 మందికి రూ. 28.35 కోట్ల లబ్ధి చేకూరిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో కొంత ఆదాయం కోల్పోయిన ఆటోడ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు. వైసీపీ పాలనలో కేవలం రూ. 10 వేలు చొప్పున 16596 మందికి వాహనమిత్ర పథకం అమలు చేశారన్నారు. అప్పట్లో కేవలం రూ. 16.51 కోట్లు అందించగా,



ఇప్పుడు రూ. 28.35 కోట్లు అందించడం జరిగిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మరోవైపు జిల్లాలోని ఎస్‌బీఎస్ కళ్యాణ మండపంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రారంభించారు. జిల్లాలో 17,406 మంది ఆటోలు, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు రూ. 26.10 కోట్లు పంపిణీ జరిగిందని మంత్రి ఆనం వెల్లడించారు.

# యాగి చేయాలనేదే జగన్ ఆలోచన.. మంత్రి ఫైర్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ వీఎంఆర్‌డీఏ ఏరినాలో ఆటో డ్రైవర్ల సేవా పథకం కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల సేవా పథకం కింద ఈరోజు రూ. 15000 అందిస్తున్నామని తెలిపారు. ఆటో సోదరులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం 15 వేల రూపాయలను అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే ప్రభుత్వమని స్పష్టం చేశారు. వైసీపీ నేతలకు పీపీకి ప్రైవేట్ పరానికి అర్థం తెలియడం లేదని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో కేవలం 18 శాతం మాత్రమే మెడికల్ కాలేజ్ పనులు జరిగాయని.. వాటితో మెడికల్ కాలేజి నిర్వహణ మొదలుపెట్టలేమని చెప్పారు. కేవలం జగన్మోహన్ రెడ్డి ఇంటికే పరిమితం అయిపోయారంటూ వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి రారని.. ప్రజా సమస్యలు పట్టించుకోరని.. ఏదో రకంగా యాగి చేయాలనే ఆలోచన చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఇప్పటికే ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని.. అయినా వారి మనస్తత్వాలు, వారి వ్యవహారాల ధోరణి మారలేదంటూ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి విమర్శలు గుప్పించారు.

# సీఎం చంద్రబాబు కార్మికుల పక్షపాతి : మంత్రి అనగాని




**తిరుపతి, (రాజధాని వార్తలు):** నగరంలో 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. ఆటో డ్రైవర్ సేవలో పథకంతో చంద్రబాబు ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని మరోసారి రుజువైందని మంత్రి అనగాని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 2.90 లక్షల మంది డ్రైవర్లకు రూ. 435 కోట్ల అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వాహనమిత్ర పేరుతో కేవలం పదివేలు మాత్రమే ఇచ్చిందన్నారు. కానీ..కూటమి ప్రభుత్వం రూ. 15,000 ఆర్థిక సాయం అందిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. గత జగన్ ప్రభుత్వం 260 కోట్ల రూపాయలు వాహనమిత్ర పథకం కోసం ఖర్చు చేస్తే.. కూటమి ప్రభుత్వం 435 కోట్ల రూపాయలు ఇస్తోందని మంత్రి అనగాని తెలిపారు. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఒక చేత్తో పదివేలు ఇస్తూనే.. ఫైన్‌ల ద్వారా 20,000 రూపాయలు దోపిడీ చేసిందని ఆరోపించారు. పెట్రోల్ డీజిల్ ధరలు అమాంతంగా పెంచి జగన్ ప్రభుత్వం ఒక్కో ఆటో డ్రైవర్‌పై ఏడాదికి రూ. 36 వేల భారం మోపిందని విమర్శించారు. అంతేకాకుండా.. ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్లపై విపరీతంగా చలాన్లు రాసి వేధించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు టాక్స్‌లు భారీగా పెంచి ఆటో డ్రైవర్ల రక్తాన్ని జగన్ రెడ్డి జలగలా పీల్చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు వేధింపులు లేవు. రోడ్డు టాక్స్‌లు, గ్రీన్ టాక్సులు లేవని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. మరోవైపు.. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం పెద్ద బొడ్డేపల్లి మార్కెట్ యార్డ్ వద్ద 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ సి.ఎం రమేష్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ఇచ్చిన ఖాకీ చొక్కాలను ధరించి ఆటోల్లో ప్రయాణించారు. ఈ నేపథ్యంలో సి.ఎం రమేష్ నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయం నుంచి బొడ్డేపల్లి మార్కెట్ యార్డ్ వరకు ఆటో నడిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమా కోప్పేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్‌గా మైలవరపు సుబ్బారావు

## - బాధ్యతలు స్వీకరించిన పాలక వర్గం సభ్యులు









**పలివెల, (రాజధాని వార్తలు):** కొత్తపేట మండలం పలివెల గ్రామానికి చెందిన శ్రీ ఉమా కోప్పేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్ గా మైలవరపు సుబ్బారావు ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మండలం ముఖ్య నాయకులు పాల్గొన్నారు. తోట కళ్యాణ చక్రవర్తి, యర్రంశెట్టి శ్రీనివాసరావు, బయ్యే వెంకన్న, పిప్పర షణ్ముఖ ధర్మమిత్ర, జంప కృష్ణ కుమార్, నక్క శైలజ, శిరంగి అనంతలక్ష్మి, కంకటాల లత, పిల్లంగోరు నాగమణి, గుత్తుల నాగమణి సభ్యులుగా దేవస్థానం ఈవో ప్రమాణ స్వీకారం చేయించారు.

అనంతరం జరిగిన సమావేశంలో కొత్తపేట నియోజక వర్గంలో ప్రాముఖ్యత సంతరించుకున్న శివాలయంగా ఎంతో విశిష్టత కలిగిందని చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఎంతో నమ్మకం కలిగిన శివాలయంగా గుర్తింపు పొందిందనన్నారు అనివార్య కారణాల వలన కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఈ కార్యక్రమంలో పాల్గొనలేకపోయారని టిడిపి నాయకులు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ ఎమ్మెల్యే సందేశం పంపించారు. ఈ కార్యక్రమంలో బూసి జయలక్ష్మి ముత్యాల బాబ్జి కంఠంశెట్టి శ్రీనివాస్ సాదే శ్రీనివాస్ గుబ్బల మూర్తి చవల జగన్నాథం యల్లమెల్లి జగన్మోహన్ నల్ల రమణ యర్రంశెట్టి కృష్ణ పిప్పర బాలాజీ కముజు తాతాజీ చీకట్ల నరసింహ మూర్తి కరెడ్ల మురళి షేక్ మస్తాన్ గోశాల భాస్కర రామం తదితర కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.





# పిఫోర్ పేరుతో ప్రభుత్వ ఆస్తుల ప్రైవేటీకరణ

## - సూపర్ సిక్స్‌ను అమలు చేయకుండా అమలు చేశామని చెబుతున్న కూటమి ప్రభుత్వం

## - మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** స్థానిక వైఎస్ఆర్ సీపీ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం విలేకరుల సమావేశం జరిగింది. ముందుగా మాజీ ఎంపీ బెల్లాన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దత్తిరాజేరు పర్యటనలో వాస్తవాలు ఏమి చెప్పలేదని, బాబు అబద్దాలు చెప్పడంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నారని ఆయన అన్నారు.సూపర్ సిక్స్ అరకొరగా అమలు చేశారని ఆయన అన్నారు.ఆడబిడ్డ నిధి పిఫోర్‌లో భాగంగా ఇచ్చామన్నారు. కానీ ఎవరికి 1500 రూపాయలు ఇచ్చారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు.అమరావతి అభివృద్ధికి లక్ష కోట్లు తెచ్చామన్నారు .ఒక్క శాశ్వత భవనాన్ని అయినా నిర్మించారా? అని ఆయన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 5000 కోట్లు రూపాయలు మంజూరు చేస్తే మెడికల్ కాలేజీ లన్ని పూర్తయ్యేవని, పేద వర్గాల పిల్లలకు వైద్య విద్యను అభ్యసించడం, పేదలకు మంచి ఆరోగ్యాన్ని అందించడం సులభతరమయ్యేదని ఆయన అన్నారు. రైతులు యూరియా కోసం లైన్లో క్యూ కట్టారని వైకాపా ప్రభుత్వ హయాంలో ఎలాంటి ఇబ్బందులు రైతులు పడలేదని ఆయన అన్నారు. మాజీ శాసన సభ్యులు బొత్స అప్పలనరసయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా దత్తిరాజేరు మండలానికి గాని నియోజకవర్గానికి గాని ప్రాధాన్యత ఇవ్వలేదని ఆయన పర్యటన జిల్లా



ప్రజలకి నిరాశే మిగిల్చిందని అన్నారు. 16 నెలల కూటమి పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు .వైకాపా ప్రభుత్వ హయాంలో 66 లక్షల పెన్షన్లు ఇస్తే, కూటమి పాలనలో ఆరు లక్షల పెన్షన్లకి కోత పడిందని బొత్స తెలియజేశారు. 60 సంవత్సరములు దాటిన వారికి ఒక కొత్త పెన్షన్ అయినా ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. టిడిపి గత పాలనకు ముందు ఎన్నికల వాగ్దానంలో బాబు జిల్లాకి మెడికల్ కళాశాల కట్టిస్తామని హామీ ఇచ్చి దాన్ని తుంగలో తొక్కారని, 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మాజీ ముఖ్యమంత్రి జగన్ జిల్లాలో మెడికల్ కళాశాల కట్టించారని ఆయన గుర్తు చేశారు. సూపర్ సిక్స్‌లో భాగంగా ప్రతి కుటుంబానికి రెండు నుంచి ఐదు లక్షల రూపాయల లబ్ధి చేకూరుస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని పథకాలను అరాకొరాగా ఇచ్చి సూపర్ సిక్స్ అయిపోయిందని ప్రజల్ని మభ్యపెడుతున్నారని బొత్స అన్నారు. 18-60 సంవత్సరాల మధ్య వయసుగల స్త్రీలకు ఆడబిడ్డ నిధి అమలు చేయలేదని, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మాట మరిచారని బొత్స అన్నారు. ఒకేసారి 1,35,000 సచివాలయాల ఉద్యోగాలు జగన్ ఇచ్చారని, గ్రామ సచివాలయాలు, ఆర్ బి కే లు, వెల్నెస్ సెంటర్లు గ్రామాలలో ఏర్పాటు చేయడం ద్వారా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం జగన్ తోనే సాధ్యపడిందని బొత్స అన్నారు. గ్రీన్ ఫీల్డ్ రహదారి పనుల దృష్ట్యా మెంటాడ రోడ్డు గుంతలకు గురైందని బొత్స అన్నారు. జనసేన కార్యకర్తలు జగన్ హయాంలో గుంతలను పూడ్చినట్లే ఇప్పుడు కూడా మెంటాడ రోడ్డు గుంతలు పూడ్చాలి అని ఆయన జనసైనికుల్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి రావడానికి అబద్ధపు వాగ్దానాలు ఇచ్చారని, వాటిని అమలు చేసే యోచన కూటమి ప్రభుత్వానికి లేదని బొత్స అన్నారు. 16 నెలల కాలంలో రెండు లక్షల కోట్లు అప్పు చేసి ఏ పథకాన్ని పూర్తిగా అమలు చేయలేదని బొత్స అన్నారు. అదేవిధంగా జగన్ పాలనలో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా బటన్ నొక్కి నేరుగా ప్రజల ఖాతాలకే పంపించే వారిని విద్యకి వైద్యంకి జగన్ అధిక ప్రాధాన్యం ఇచ్చారని బొత్స అన్నారు. విద్యా వైద్య రంగాలను పిఫోర్ పేరు చెప్పి ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే అన్నారు వైజాగ్‌లో భూములు 99 పైసలకే లీజుకివ్వడం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం వంటి అంశాలపై అన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వస్తుందని బొత్స అన్నారు. సోషల్ మీడియా కార్యకర్తలపై అన్యాయంగా కేసులు పెడుతున్నారని, అటువంటి అన్యాయాలపై ఆధారాలతో డిజిటల్ బుక్‌లో నమోదు చేయాలని బొత్స పార్టీ శ్రేణులను కోరారు. రెడ్ బుక్ రాజ్యాంగానికి ధీటుగా డిజిటల్ బుక్ పెట్టడం జరిగిందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం తామిచ్చిన హామీలను గాలికి వదిలేసిందని హామీలను అమలు చేసే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు. స్థానిక శాసనసభ్యునికి సమస్యలపై అవగాహన లేదని ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి ఆ సమస్యల పరిష్కారం కోసం నిధులు తీసుకు రాలేదని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారని బొత్స అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల సురేష్, కరణం ఆదినారాయణ, త్రినాధ రావు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకట్రావు, దత్తిరాజేరు మాజీ ఎంపీపీ కంది తిరుపతి నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ ముత్యాల నాయుడు, కాలం రాజుపేట నాయకులు గేదెల జగదీశ్, స్థానిక ఉపసర్పంచ్ కర్రీ రామ నాయుడు, మధుపాడ సర్పంచ్ పైడపు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సన్నిధిలో చిన్నారి నైనిక నృత్య ప్రదర్శన

## - అమ్మవారిని దర్శించుకున్న భోగాల శ్రీనివాస్ రెడ్డి





**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం భగవాన్ దాస్ కాలనీ అమ్మ వారు బుధవారం మైసూరసుర వారధిని అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలో హైదరాబాద్‌కి చెందిన పుష్కోయిల నైనిక కూచిపూడి నృత్య ప్రదర్శనతో అలరించింది. శ్రీదేవి నవరాత్రుల సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో భజనలు నిర్వహించారు. అనంతరం శారద కలెక్షత్ర హైదరాబాద్ భావన పెదప్రోలు ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజ ధర్మ నాట్య ప్రదర్శనతో అలరించిన చిన్నారి నైనికని సన్మానించారు. దసరా పండుగ రోజున రాజరాజేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోగాల శ్రీనివాస రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మ వారిని దర్శించుకున్నారు. అమ్మవారి సన్నిధి ప్రాంగణంలో 108 దీపాలతో ముగ్గులు వేసి అనంతరం జమ్మి చెట్టు పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆ యొక్క కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు కాలనీవాసులు పట్టణవాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో



భూక్యా రంగా, ముగడ హరినాథ్, ఎస్కే సిరాజ్, ప్రియ, సున్నం భూలక్ష్మి, తెల్లం సునీత, చంటి, కే రామకృష్ణ, శ్రీదేవి, పి రాంబాబు, జ్యోతి, అరుణ, కే.శ్రీను, నిర్మల, రామకృష్ణ, వీరమణి, సాయి కౌశిక్, కుమారి, కైక, కుమారి, నాగేశ్వర రావు, సుదర్శన్, రామాచారి, స్వరూప, సుశీల, లీలావతి, సాయి, ప్రియాంక, రమణమ్మ, క్రిష్ణ ప్రియ,ఉష, వాణి, రమణ, కమల, యశోద, మీనా, గణేష్, మహేష్, సంతోష్,హరికృష్ణ, గోపాలకృష్ణ, లత, రమ్య, జయ, మని, భక్తులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## అన్నప్రసాద ట్రస్ట్‌నకు విరాళంగా రూ. 10,116లు సమర్పించిన జాన చిన్న సత్యనారాయణ, సుగుణ కుమారి దంపతులు

**అయినవిల్లి, (రాజధాని వార్తలు):** ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక గ్రామ వాస్తవ్యులు జాన చిన్న సత్యనారాయణ సుగుణ కుమారి దంపతులు అయినవిల్లి, విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించి విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్ట్‌నకు విరాళంగా రూ. 10,116/- లు సమర్పించినారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించి స్వామి వారి చిత్రపటం అందజేసినారు.



# ఘనంగా ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు: జిల్లా కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి

## - ఉత్సవ ఏర్పాట్లపై కలెక్టర్‌తో చర్చించిన ఎం.పి, ఎం.ఎల్.ఏ



**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరం ఉత్సవాల ఏర్పాట్లపై పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక శాసన సభ్యులు పూసపాటి అదితి గజపతిరాజు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డిని కలెక్టర్ ఛాంబర్‌లో కలిసి ఉత్సవాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది నిర్వహించిన అన్ని వేదికల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వెన్యూ ఇంచార్జ్ అధికారులంతా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు. అమ్మవారి గుడి నుండి బొంకులదిబ్బ వరకు నిర్వహించే ర్యాలీని జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత హాజరై, ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులంతా ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని కలెక్టర్ కోరారు. బొంకులదిబ్బ వద్ద ప్రారంభం అయిన తర్వాత మిగిలిన అన్ని వేదికల్లో కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కింద జిల్లాకు రాష్ట్ర స్థాయిలో రెండు, జిల్లా స్థాయిలో 48 అవార్డులు లభ్యం

## - ఈ నెల 6న అవార్డుల ప్రధానం : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద, పరిశుభ్రత రంగంలో విశిష్టమైన సేవలు అందించినందుకు మన జిల్లాకు రాష్ట్ర స్థాయిలో రెండు, జిల్లా స్థాయిలో 48 అవార్డులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి అవార్డు గ్రహీతలను ఈ నెల 06న జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించనున్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద, పరిశుభ్రత రంగంలో విశిష్టమైన సేవలు అందించిన వారిని గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ - 2025ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ అవార్డు గ్రహీతలు ఘన వ్యర్థాలు, ద్రవ వ్యర్థాల నిర్వహణ, ప్రజా ప్రదేశాల్లో శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, ఆర్ ఆర్ ఆర్ మరియు సుస్థిర పద్ధతులలో కొత్త ప్రమాణాలను నెలకొల్పారు. దేశంలోనే తొలిసారిగా ఒక రాష్ట్రం 17 విభాగాల్లో ఇంత విస్తృత స్థాయిలో స్వచ్ఛత సర్వే నిర్వహించడం విశేషం.

స్వచ్ఛ సర్వేక్షణ అవార్డులను ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డులను ప్రారంభించింది. దీని ఉద్దేశ్యం శానిటేషన్ కార్యకలాపాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి, అన్ని వర్గాలను స్వచ్ఛతను ఆచరణలోకి తీసుకురావడంలో ప్రోత్సహించడం. స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు 2025 రేటింగ్/ర్యాంకింగ్ స్వీయ అంచనా, జిల్లా అధికారుల ధృవీకరణ, మూడో పక్ష అంచనా అనే మూడు దశల్లో జరిగింది. మొత్తం 1,20,057 కేంద్రాలు స్వీయ అంచనాలో పాల్గొన్నాయి. 1,12,833 కేంద్రాలపై జిల్లా స్థాయిలో ధృవీకరణ జరగగా, 1,317 జిల్లా స్థాయి నామినేషన్లు ఎంపికయ్యాయి. వీరిలో 62 అవార్డుల కోసం రాష్ట్ర స్థాయి పోటీ జరిగింది. ఈ మొత్తం అంచనా ప్రక్రియ డిజిటల్ విధానంలో, SASA పోర్టల్ మరియు మొబైల్ యాప్ ద్వారా నిర్వహించబడింది.

రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డు గ్రహీతల పూర్తి వివరాలను SASA పోర్టల్ (https://sasa.ap.gov.in) నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ అవార్డులు స్వచ్ఛ మున్సిపా లిటీలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ పాఠశాలలు, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్ స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమలు మొదలైన విభిన్న కేటగిరీలలో ఇవ్వబడుతాయి.

"స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ 2025 విజేతలను మనమంతా హర్షభావంతో అభినందిద్దాం. ఈ విజయాలు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ఉద్యమాన్ని మరింత బలంగా ముందుకు తీసుకెళ్లే స్ఫూర్తినిస్తాయని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా కొనసాగుతున్న డ్రోన్ నిఘా : జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల










**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సూచనల మేరకు, సంబంధిత డిఎస్పీల ఆధ్వర్యంలో ఆయా సిఐ, ఎస్ఐల సమక్షంలో డ్రోన్ తో, నెల్లూరు పట్టణ, శివారు, నిర్మానుష్యమైన ప్రదేశాల్లో క్షుణ్ణంగా పరిశీలించి, పట్టణ సమీప ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డు కట్టు వేస్తున్న నెల్లూరు పోలీసులు. జిల్లావ్యాప్తంగా ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు అదేవిధంగా సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు మరియు ప్రత్యేకంగా టౌన్ పరిసర ప్రాంతాల్లో రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు విస్తృతంగా డ్రోన్ నిఘా5 ఏర్పాటు చేసిన నెల్లూరు పోలీసులు. నెల్లూరు జిల్లాలోని శివారు ప్రాంతాలలో నేరాలకు చెక్ పెడుతూ, జల్లెడ పడుతున్న నెల్లూరు పోలీసులు. అందులో భాగంగా నేడు ఓపెన్ డ్రింకింగ్ పై ఉక్కుపాదం మోపుతూ కేసులు నమోదు చేయడం జరిగింది. గ్యాంబ్లింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా... బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఓవర్ స్పీడ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌లను గుర్తిస్తాం. నేర నియంత్రణే లక్ష్యంగా క్రైమ్ ప్రోన్ ఏరియాల పై డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా. క్రైమ్ ప్రోన్ ఏరియాలపై డ్రోన్ కెమెరాలను ఉపయోగించి నిరంతరం పర్యవేక్షిస్తున్న నెల్లూరు పోలీసులు. బహిరంగంగా మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట నిర్వహణ, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ప్రాంతాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టడం జరిగింది. నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న నిశితమైన ప్రదేశాలను ముందుగా గుర్తించి, పాడుపడిపోయిన బంగ్లాలు, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కులు, నదీ తీరాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

కావున ఎవరైన చట్ట వ్యతిరేక మరియు క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరికలు. గంజాయి సేవించడం, అమ్మడం, రవాణా చేసే వారు పట్టుబడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జిల్లాలో ఇకపై సాంకేతికతతో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, నేరాల నియంత్రిం చుటకు వినూత్న



చర్యలు తీసుకుంటున్న నెల్లూరు పోలీసులు. ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కి తెలపగలరు.

# ఆటో డ్రైవర్లకు సీఎం చంద్రబాబు దసరా కానుక

## - ప్రజా సంక్షేమానికి పెద్దపీటవేసే ప్రభుత్వం ఇది : ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు దసరా కానుకను ఇస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద ఆటో రిక్షా/ మాక్సి క్యాబ్/ మోటార్ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లోకి ప్రభుత్వం 15 వేలు జమ చేయనుండటంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఒక వైపు కంపెనీలు తెస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు... ఇటు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతున్నారని కొనియాడారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిందని అన్నారు. స్త్రీ శక్తి పథకం అమలుతో ఆదాయం తగ్గిన ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకునేందుకు ఏపీ ప్రభుత్వం ఈ ఆటో డ్రైవర్లకు సేవలో పథకం అమలు చేస్తోందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 2,90,234 మంది ఆటో డ్రైవర్లకు పథకం అమలవుతోందని పేర్కొన్నారు. అలాగే వాహన యజమానుల కోసం ప్రభుత్వం గ్రీన్ ట్యాక్స్‌ను కుదించిందని, రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్‌ను ప్రభుత్వం రూ.3 వేలకు తగ్గించడంపై ఎంపీ హర్షం వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద అందే సహాయం



వాహన రిపేర్లు, కుటుంబ అవసరాలు, ఇతర ప్రయోజనాలకు ఉపయోగపడుతుందన్నారు. ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా ఉన్నారని పేర్కొన్నారు.

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం : మంత్రి పొంగూరు నారాయణ



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆటో డ్రైవర్ల కష్టాన్ని సీఎం చంద్రబాబు దగ్గరగా చూశారని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. వారి కష్టాలను తీర్చేందుకే ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. స్త్రీ శక్తి పథకం వల్ల నష్టపోతున్నామంటూ డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేయడంతో వారికి అండగా నిలిచేందుకు ఏడాదికి 15000 ఇచ్చేందుకు చంద్రబాబు ముందుకు వచ్చారని వెల్లడించారు. ఏపీ ప్రభుత్వంపై రూ.466 కోట్ల భారం పడనుందని వివరించారు. స్త్రీ శక్తి పథకం వల్ల జీవనోపాధి ఇబ్బంది ఎదురైన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక సాయం చేసి సీఎం చంద్రబాబు గొప్ప మనసు చాటుకున్నారని మంత్రి నారాయణ కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న చంద్రబాబు నాయుడు... ఆటో డ్రైవర్ల కోసం కూడా నూతన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అలాగే ఆటో యజమానుల కోసం ప్రభుత్వం గ్రీన్ ట్యాక్స్‌ను కుదించిందని, రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను ప్రభుత్వం రూ.3 వేలకు తగ్గించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద అందే సహాయం వాహన రిపేర్లు, కుటుంబ అవసరాలు, ఇతర ప్రయోజనాలకు ఉపయోగపడుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు సీఎం చంద్రబాబుని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా నారాయణ కోరారు.

# ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో ఘనంగా కోడూరు కమలాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని కమలాకర్ రెడ్డి నివాసంలో నిర్వహించిన ఆయన జన్మదిన సంబరాలలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కోవూరు, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు హాజరై కమలాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కమలాకర్ రెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆశీర్వదించారు.

# సీఎం చంద్రబాబు మాటిస్తే నెరవేర్చి తీరుతారు

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ద్వారా ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు 15 వేల ఆర్థిక తోడ్పాటు అందించడం సంతోషంగా ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు గారు.. ఆటో డ్రైవర్లకు ఏటా రూ.15,000 ఆర్థిక సహాయం ఇచ్చే కార్యక్రమాన్ని శనివారం లాంఛనంగా ప్రారంభిస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు దసరా కానుకను ఇస్తోందన్నారు. ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా 2,90,234 మంది ఆటో రిక్షా/ మాక్సి క్యాబ్/ మోటార్ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.435.35 కోట్లు జమ చేయనుందని పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గంలోనే దాదాపు 3 వేలమందికి ఈ పథకం అమలవుతోందని అన్నారు. ఈ పథకం అమలు ద్వారా తక్కువ ఆదాయం ఉండే కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆమె తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆమె వెల్లడించారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాల అమలుతో కూటమి ప్రభుత్వం తన ప్రాధాన్యతను చాటి చెప్పిందని వివరించారు.



# సంపాదకీయం

## యుద్ధాల చీకటిలో మానవత

'ఇక యుద్ధం వద్దు, ఇంకెప్పుడూ యుద్ధం వద్దు' అని 1965లోనే పోప్ ఆరవ పాల్ ఘోషించారు. శాంతిని కోరుకునేవారు ఆయనను అభిమానించకుండా ఎలా ఉంటారు? యుద్ధాలు ఏ సమస్యనూ పరిష్కరించవు. శత్రుత్వాన్ని, విద్వేషాన్ని మాత్రమే పెంపొందిస్తాయి. 1945లో 51 దేశాలు సమున్నత ఆశయాలతో ఐక్యరాజ్యసమితిని సృష్టించాయి. అన్ని దేశాలూ శాంతి సామరస్యాలతో శాంతియుత సహజీవనం చేస్తూ సంపద్వంతం చేస్తూ తమ ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరుస్తాయని ఆశించాయి. చరిత్ర చెప్పిందేమిటి? ఐక్యరాజ్యసమితి విఫలమయిందనే కాదూ? ఆ ప్రపంచ సంస్థ చూస్తుండగానే గత ఎనిమిది దశాబ్దాలలో అనేక యుద్ధాలు జరిగాయి. ప్రస్తుతం రెండు యుద్ధాలు ప్రపంచాన్ని కుదిపివేస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధం ఫిబ్రవరి 24, 2022న ఆరంభమయింది. ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడంతో ప్రజ్వరిల్లిన ఈ యుద్ధాగ్నులు ఇప్పటికీ ఆరలేదు. ఎప్పటికి ఆరిపోతాయో తెలియదు. సోవియట్ యూనియన్ ఆఫ్ సోషలిస్ట్ రిపబ్లిక్స్ ఉనికిలో ఉన్నప్పుడు ఉక్రెయిన్ అందులో భాగంగా ఉండేది. చాలా మంది రష్యన్లు, రష్యన్ భాష మాట్లాడేవారు ఉక్రెయిన్‌గా పిలవబడే ప్రాంతంలో నివశిస్తుండేవారు. 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైనప్పుడు ఉక్రెయిన్ ఒక సార్వభౌమిక గణతంత్ర రాజ్యంగా ప్రభవించింది. 2014-22 సంవత్సరాల మధ్య ఉక్రెయిన్ ప్రాంతాలు అయిన క్రిమియా, డొనెట్స్క్, లుహన్స్కిలను రష్యా ఆక్రమించుకుని బలవంతంగా తనలో కలిపివేసుకున్నది. తనను వ్యతిరేకించే సైనిక కూటమి 'నాటో' సభ్యత్వానికై ఉక్రెయిన్ దరఖాస్తు చేసుకుందని, ఉక్రెయిన్‌ను ఉపయోగించుకుని నాటో దేశాలు తనను చుట్టుముట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని, తత్కారణంగా తన జాతీయ భద్రతకు ముప్పు ఏర్పడినందునే ఉక్రెయిన్‌ను ఆక్రమించుకోవడం అనివార్యమయిందని రష్యా సమర్థించుకున్నది. ఉక్రెయిన్ ఒక సార్వభౌమిక దేశం. ఆ దేశం నాటోలో చేరినా, చేరకపోయినా స్వతంత్ర దేశంగా మనుగడ సాగించేందుకు ఆ దేశానికి సంపూర్ణ హక్కు ఉన్నది. ప్రపంచ దేశాలు ఆ హక్కును గౌరవించాలి. ఉక్రెయిన్ స్వతంత్ర రాజ్యంగా సంపూర్ణ రక్షణతో మనగలిగేందుకు ప్రపంచం హామీ పడాలి. మూడేళ్ల క్రితం ప్రారంభమైన యుద్ధం ఉక్రెయిన్ మనుగడకు తీవ్ర హానికరంగా పరిణమించింది. సెప్టెంబర్ 10, 2025 నాటికి రష్యా దాడుల్లో ఉక్రెయిన్‌లో 14,116 మంది పౌరులు మరణించారని, 36,481 మంది క్షతగాత్రులు అయ్యారని ఆ దేశంలో ఉన్న ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంఘం ప్రతినిధులు సమగ్ర సాక్ష్యాధారాలతో నమోదు చేశారు. 56 లక్షల మంది ఉక్రెయిన్ పౌరులు ఇతర దేశాలకు పరారవ్వగా మరో 37 లక్షల మంది పౌరులు దేశంలోనే నిరాశ్రయులు అయ్యారు. ఈ యుద్ధంలో ఉభయ పక్షాలలోను (రష్యా తరపున పోరాడుతున్న కొరియా సైనికులతో సహా) మొత్తం పది లక్షల మందికి పైగా సైనికులు మరణించారు. ఉక్రెయిన్‌కు పాశ్చాత్య దేశాలు వందల కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలు, సైనిక సామగ్రిని సరఫరా చేస్తున్నాయి (ఈ యుద్ధంలో నేరుగా పాల్గొనేందుకు అవి వెనుకాడుతున్నాయి). అయినప్పటికీ ఉక్రెయిన్ యుద్ధంలో ఓడిపోతోంది. అన్ని విధాల భారీ నష్టాలు చవిచూస్తోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై ఒత్తిడి చేసి ఈ యుద్ధాన్ని నిలిపివేయగల దక్షత అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఉన్నది. అయితే ట్రంప్ అందుకు సుముఖంగా లేడు. ఆత్మరక్షణకై ఉక్రెయిన్ యుద్ధం చేస్తోంది. నైతికత, న్యాయబద్ధత ఉక్రెయిన్ పక్షానే ఉన్నాయి. అయినా నిస్సహాయంగా నలిగిపోతోంది. అమెరికా ఊగిసలాట ధోరణి, ఐక్యరాజ్యసమితి అసమర్థతకు ఉక్రెయిన్ బలవుతోంది. ఉక్రెయిన్ యుద్ధం పనికిమాలిన, అనైతిక యుద్ధమని ఒక బలమైన దేశం, పొరుగున ఉన్న ఒక బలహీన రాజ్యంపై చేస్తున్న దురాగతం మినహా మరేమీ కాదని చరిత్ర తప్పక నమోదు చేస్తుంది. ప్రపంచాన్ని అమితంగా కలవరపరుస్తోన్న మరో యుద్ధాన్ని హమాస్ ప్రారంభించింది. పాలస్తీనాలో భాగమైన గాజా ప్రాంతాన్ని పరిపాలిస్తున్న మిలిటెంట్ గ్రూపే హమాస్. ఈ పశ్చిమాసియా ప్రాంతం ఇప్పటికే అనేక యుద్ధాలతో అతలాకుతలమైపోయింది. అక్టోబర్ 7, 2023న హమాస్ ఎలాంటి కవ్వింపు లేకుండా ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. ఇది సమర్థించరాని చర్య. హమాస్ దాడిలో 1200 మంది ఇజ్రాయెలీ పౌరులు మరణించారు. మరో 251 మంది ఇప్పటికీ హమాస్ వద్ద బందీలుగా ఉన్నారు. హమాస్ దాడిపై ఇజ్రాయెల్ భీకరంగా ప్రతిస్పందించింది. ఎడతెగని, బహుముఖీనమైన దాడులు ప్రారంభించింది. గాజా నుంచి పాలస్తీనియన్లు అందరినీ గెంటివేయడమే ఇజ్రాయెల్ లక్ష్యంగా ఉన్నది. పాలస్తీనియన్లు లేని గాజాను పూర్తిగా ఇజ్రాయెల్‌లో కలుపుకోవడమే లక్ష్యంగా ఉన్నది. ఇజ్రాయెల్ ఇప్పటికే మరో పాలస్తీనియన్ ప్రాంతమైన వెస్ట్ బ్యాంక్‌ను చాలావరకు ఆక్రమించుకుని అక్కడి జనజీవనాన్ని నియంత్రిస్తోంది. పశ్చిమాసియాలో సుస్థిర శాంతికి ఒక పరిష్కారంగా ఉన్న రెండు దేశాల సిద్ధాంతాన్ని ఇజ్రాయెల్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇజ్రాయెల్ దాడుల్లో గాజాలో 67,000 మంది మరణించారు. వారిలో అత్యధికులు మహిళలు, బాలలే. పాఠశాలలు, ఆసుపత్రులు మొదలైన మౌలిక సదుపాయాలు అన్నీ ధ్వంసమైపోయాయి. ఆహారం, మంచినీరు, ఔషధాలు అందుబాటులో లేక పాలస్తీనియన్లు చనిపోతున్నారు. హమాస్ దాడికి ప్రతీకారంగానే తాము దాడులు చేస్తున్నామని ఇజ్రాయెల్ సమర్థించుకొంటోంది. అయితే ఇది సమర్థించలేని విషయం. ఇజ్రాయెల్ దాడులు మహాభీకరంగా ఉన్నాయి. ఎడతెగకుండా సాగుతున్నాయి. పైగా ఈ దాడుల లక్ష్యం న్యాయవిరుద్ధమైనది.. ఎంతమాత్రం ఆమోదయోగ్యమైనది కాదు.

# బేతాళ జాతరలో దవులూరి ప్రత్యేక పూజలు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** విజయదశమి దసరా మహోత్సవాలను పురస్కరించుకుని సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ బేతాళ స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో పెద్దాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దవులూరు దొరబాబు పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ పూజల్లో పెద్దాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, నియోజకవర్గ నాయకులు నిడదవోలు సురేష్ చౌదరి, వేట్లపాలెం గ్రామం పార్టీ నాయకులు వల్లూరు పెద్ద, పాలుకుర్తి రామకృష్ణ, వేగుళ్ళ వెంకటరమణ, పాలచర్ల వెంకట్రావు, రాయుడు శీను మాకిరెడ్డి రాంబాబు, జక్కా మణికంఠ, పార్టీ మండలం వైస్ ప్రెసిడెంట్ నిడ దవోలు రాంబాబు, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు బేతాళ స్వామిని దర్శించుకున్నారు. అలాగే జాతరలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, బాణాసంచా కాల్పులు ప్రజలను ఆకట్టుకున్నాయి.

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ధర్మకర్తల మండలి

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్పను సామర్లకోట శ్రీ భీమేశ్వరాలయ ధర్మకర్తల మండలి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం ధర్మకర్తల మండలిగా చేపట్టిన కమిటీ సభ్యులు మం డలి అధ్యక్షులు కంటే జగదీశ్ మోహన్ ఆధ్వర్యంలో అచ్చంపేట గ్రామంలోని కార్యాలయంలో ఎమ్మెల్యే చిన రాజప్పను కలిసి పదవులకు కృషిచేసిన విషయమై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిసిన ధర్మకర్తలుగా సభ్యులు చీమలకొండ వీరభద్రప్రసాద్, తాతపూడి సత్య అరుణ్ వంశీ, గోల్తి సత్యనారాయణ, తాతపూడి పవన్, అలోక్ చంద్రజైన్, కంచర్ల సుస్మా మోహిని, కొండపల్లి సత్యవాణి,



మందపల్లి భాను వెంకట పద్మ, బాడితమాని లక్ష్మి, గోనిపాటి బుల్లెమ్మ తదితరులున్నారు.

# కార్తీక పూజలకు పందిరి రాట ముహూర్తం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ కుమారరామ భీమేశ్వరాలయంలో త్వరలో ప్రారంభం కానున్న కార్తీక మాస ఉత్సవాల ప్రారంభానికి గానూ రాట ముహూర్త పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో నూతన ధర్మకర్తల మండలి సమక్షంలో ఈ పందిరి రాట ముహూర్త పూజలు నిర్వహించారు. ఈ పూజలు ఆలయ పండితులు సన్నిధిరాజు వెంకటరమణ, చెరుకూరి సుందర రామయ్య, కొంతేటి భేమేశ్వర శర్మ, వేద పండితులు వేమూరి సోమేశ్వర శర్మ, అల్లక్కి రాజగోపాల శర్మలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు జగదీశ్ మోహన్, సభ్యులు చీమలకొండ వీరభద్రప్రసాద్, తాతపూడి సత్య అరుణ్ వంశీ, గోల్తి సత్యనారాయణ, తాతపూడి పవన్, అలోక్ చంద్రజైన్, కంచర్ల సుస్మా మోహిని, కొండపల్లి సత్యవాణి, మందపల్లి భాను వెంకట పద్మ, బాడితమాని లక్ష్మి, గోనిపాటి బుల్లెమ్మ తది తరులు పాల్గొన్నారు.

# మహిళలను కించపర్చొద్దు... ఏదైనా ఆడవారి తర్వాతే..

**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆటో డ్రైవర్ల మౌత్ పబ్లిసిటీకి వైనాట్ 175 అని అన్న వారిని 11కి దించారని మంత్రి నారా లోకేష్ అన్నారు. శనివారం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. డ్రైవర్‌గా నందమూరి తారక రామారావు, బాలయ్య, పవన్ కళ్యాణ్‌లు కూడా నటించారని గుర్తుచేశారు. 'ఆటో వెనుక ఉన్న కొటేషన్లు నేను ఎప్పుడు చదువుతాను. వర్షం ఎలా వస్తుందని పిల్లలు అడిగితే దేవుడు కురిపిస్తాడు అని చెప్పొద్దు... మొక్కనాటితే వర్షం దానివల్ల కురుస్తుందని ఒక ఆటో డ్రైవర్ చెప్పారు... అందరూ బావుండాలి అందులో నేనుండాలి అని ఆటో డ్రైవర్ అనుకుంటారు' అని మంత్రి వెల్లడించారు. ఆటోలో బ్యాగ్ మర్చిపోతే ఆటోడ్రైవర్‌లు వాటిని జాగ్రత్తగా పోలీసులకు అప్పగిస్తారని లోకేష్ చెప్పారు. అంతేకాకుండా.. 'అప్పు చేసి కొన్నా...నన్ను చూసి ఏడవద్దు' అంటూ కొన్ని కామెడీ కొటేషన్లు కూడా ఆటోల వెనక రాస్తారన్నారు. యువగళం అప్పుడు ఆటో డ్రైవర్‌లతో ప్రత్యేకంగా మాట్లాడారని తెలిపారు. ఆటో చార్జింగ్ పాయింట్లు కూడా ఏర్పాటు చేసి వారికి అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. గుంతలు లేకుండా చూడడం ద్వారా ఆటో ప్రమాదాలు నివారించామని మంత్రి తెలిపారు.

**వైసీపీపై ఫైర్..**

వైసీపీ హయాంలో కుడిచేత్తో రూ.10 వేలు ఇచ్చి ఎడమ చేత్తో రూ.20 వేలు గ్రీన్ టాక్స్ రూపంలో లాగేశారని మండిపడ్డారు. మహిళలను కించపరిచేలా రోజా మాట్లాడారని... దానిపై రోజా వద్దకు హమీద్ భాషా వెళ్లాలనుకున్నారని.. అయితే ఆయన ఆటోను పోలీసులు సీజ్ చేశారని తెలిపారు. ఆయన్ను ఆదుకోవాలని చంద్రబాబు చెప్పారని గుర్తు చేశారు. పేదవాడి కారు ఆటో... చిన్న పిల్లలు స్కూలుకు వెళ్లేది ఆటోలోనే బస్సు, రైలు ఎక్కాలన్నా ఆటోలు ఉండాల్సిందే అని తెలిపారు. కార్మికులు డ్రైవర్లు తమ వాహనాలకు పూజ చేస్తారన్నారు. దసరా పండగ అయిన 3 రోజుల్లోనే ఆటో డ్రైవర్ల అకౌంట్‌లలో రూ.15 వేలు అందజేస్తున్నామన్నారు

మంత్రి. సుమారు 3 లక్షల మందికి ఇస్తున్నామని.. మెరుగైన సర్వీసు అందజేయాలని.. అప్పుడే మంచి మార్కెట్ వస్తుందని సూచించారు.

# నక్సల్స్‌తో చర్చల్లేవ్..లొంగిపోండి.. అమిత్‌షా హెచ్చరిక

**జగదల్పూర్:** నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు. బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. 'కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తో పాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్‌షా ప్రశంసించారు. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్



అభివృద్ధికి రూ.4 లక్షల కోట్లకు పైగా కేంద్రం కేటాయించిందని, రాష్ట్రంలోని గిరిజనుల కోసం పలు పథకాలను బీజేపీ ప్రారంభించిందని చెప్పారు.

**స్వదేశీకి పట్టం కడితే..**

దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు 'స్వదేశీ'కి కట్టుబడితే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నిలుస్తుందని, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇటీవల జీఎస్‌టీ రేట్లు తగ్గించడం ద్వారా ఎంతో ఉపశమనం కలిగించారని, స్వదేశీ సంస్కృతికి మనమంతా కట్టుబడితే దేశ ఆర్థిక వ్యవస్థ అత్యున్నత శిఖరాలకు చేరుకుంటుందని తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్



**ఢిల్లీ:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల అంశం రోజుకో మలుపు తీసుకుంటుంది. ఇప్పుడు తాజాగా రిజర్వేషన్ల అంశం సుప్రీకోర్టుకు చేరింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టులో వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ.. పిటిషన్‌లో చెప్పుకొచ్చారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ మించరదంటూ ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా.. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో గోపాల్ రెడ్డి వేసిన పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. జస్టిస్ విక్రమ్ నాథ్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగనున్నట్లు సమాచారం. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గత ప్రభుత్వం తీసుకొచ్చిన రిజర్వేషన్లను ఎత్తివేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది. దీనికి అన్ని పార్టీల నేతలు అంగీకారం తెలిపారు. ఆ తర్వాత వీటిని గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపారు. అయితే ఈ బిల్లుకు గవర్నర్ ఇంకా ఆమోదం తెలుపలేదు. రిజర్వేషన్ల బిల్లుపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని..తమ వద్దనే పెండింగ్‌లోనే ఉన్నాయని ఇటీవల రాజ్ భవన్ వర్గాలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీసీ బిల్లుపై సుప్రీంకోర్టులో పిటిషన్ పడటం రాష్ట్ర ప్రభుత్వానికి షాక్ అని చెప్పవచ్చు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఏ తీర్పు ఇస్తోంది అనే దానిపై సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది.

# పార్టీ ఫిరాయింపు కేసు..

## ఎమ్మెల్యేల క్రాస్ ఎగ్జామినేషన్



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో విచారణలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇవాళ (శనివారం) చేపట్టిన విచారణ ముగిసింది. విచారణలో భాగంగా పిటిషనర్ల తరఫున అడ్వకేట్లు.. ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎదుట ఎమ్మెల్యేలు తమ వాదనలు వినిపించారు. ఇవాళ ఉదయం నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాంబర్లో విచారణ కొనసాగింది. ఈనెల 1వ తేదీన జగరగాల్సిన విచారణ వాయిదా పడటంతో.. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు నేడు విచారణకు హాజరయ్యారు. బీఆర్‌ఎస్‌లో గెలిచి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్‌ఎస్ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యలో సుప్రీకోర్టును బీఆర్‌ఎస్ ఆశ్రయించింది. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గడువు విధించింది. ఈ మేరకు పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు. అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరి మినహా మిగిలిన 8 మంది ఎమ్మెల్యేలు తాము పార్టీ మారలేదంటూ వివరణ ఇచ్చారు. ఫిర్యాదుదారులు వారు పార్టీ మారని వారికి వ్యతిరేకంగా ఆధారాలు సమర్పించారు. దీనిలో భాగంగా పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేల విచారణ కొనసాగుతోంది. ఈ మేరకు ఇవాళ ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలు విచారణకు హాజరయ్యారు. కాగా, ఎమ్మెల్యేల విచారణలు ముగిసిన అనంతరం స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారు అనేది చర్చనీయాంశంగా మారింది.

# పారిస్ ఫ్యాషన్ వీక్‌లో సందడి చేసిన జాక్వెలిన్.. అందాలతో రెచ్చగొడుతూ



బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండేజ్ తాజాగా పలు దేశాలలో నిర్వహించే ఫ్యాషన్ వీక్‌లలో పాల్గొంటూ తన అంద చందాలతో అక్కడివారిని అట్రాక్ట్ చేస్తోంది. ఈ అంతర్జాతీయ ఫ్యాషన్ వేదికలు ప్రపంచవ్యాప్తంగా ఉండే డిజైనర్లకు మాత్రమే కాకుండా రన్ వే లేదా రెడ్ కార్పెట్‌పై నడిచే సెలబ్రిటీలకు ప్రత్యేక ఉనికిని తీసుకు వచ్చి పెడతాయి. అలా తాజాగా లండన్ ఫ్యాషన్ వీక్‌లో మెరిసిన జాక్వెలిన్ ఫెర్నాండేజ్ పారిస్ ఫ్యాషన్ వీక్‌లో కూడా మెరిసింది. అయితే ఈ పారిస్ ఫ్యాషన్ వీక్‌లో తన అందంతో అక్కడున్న వారిని ఆకట్టుకుంది జాక్వెలిన్ ఫెర్నాండేజ్.. నల్లటి పొడవాటి గౌనుని ధరించిన జాక్వెలిన్ డీప్ వీ నెక్ లైన్‌తో తన ఎద అందాలను హైలెట్ చేస్తూ.. చూసే ఆడియన్స్‌కి నిద్రలేకుండా చేసింది. అలాగే నడుము వద్ద మెరిసే రత్నపు క్లాస్ప్‌తో ఉన్న ఫ్యాబ్రిక్ ఆమె అందానికి మరింత హైలెట్‌గా నిలిచింది. ఈ బ్లాక్ కలర్ పొడవాటి డ్రెస్‌కి అనుగుణంగా ఉండే హెయిర్ స్టైల్‌ని ఎంచుకుంది. హెవీ హెయిర్ స్టైల్ కాకుండా పోనీటేల్ వేసుకొని చెవులకు చెవి పోగులు పెట్టుకోవడంతోపాటు చేతి వేళ్లకు ఉంగరాలు కూడా పెట్టుకొని లుక్‌ని హైలెట్ చేసింది. ఇకపోతే ఇలాంటి అంతర్జాతీయ ఫ్యాషన్ వీక్‌ల కారణంగా జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు సంపాదిస్తోంది. తన లుక్‌తో అంతర్జాతీయ గుర్తింపు తెచ్చుకోవడంతోపాటు భారతీయ సినిమా, కళాత్మకతకు ప్రతినిధిగా నిలుస్తోంది.. ఓ పక్క అంతర్జాతీయ ఫ్యాషన్ వీకుల్లో పాల్గొంటూ తన ఉనికిని చాటుకుంటూనే మరో పక్క పలు సినిమాలు కూడా చేస్తూ హీరోయిన్‌గా రాణిస్తోంది.

ఈమె రీసెంట్‌గా పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన హరిహర వీరమల్లు సినిమాల్లో కనిపించింది. జ్యోతి కృష్ణ దర్శకత్వంలో ఏఎం రత్నం నిర్మించిన ఈ చిత్రంలో తన అద్భుతమైన పర్ఫామెన్స్‌తో అందరి దృష్టిని ఆకట్టుకుంది. అలాగే జాక్వెలిన్ ఫెర్నాండేజ్ వివాదాల విషయానికి వస్తే.. ఆర్థిక నేరగాడు సుఖేష్ చంద్రశేఖర్ దగ్గర విలువైన బహుమతులు అందుకొని మనీలాండరింగ్ కేసులో కూడా ఇరుక్కున్న సంగతి మనకు తెలిసిందే. ఇకపోతే ఈ కేసును కొట్టివేయాలి అని ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఈమెకు అక్కడ కూడా ఎదురుదెబ్బే తగిలింది ముఖ్యంగా సుఖేష్ చంద్ర 250 కోట్ల మనీ లాండరింగ్ కేసులో ఈమె హస్తం ఉందని.. ముఖ్యంగా సుకేశ్ చంద్ర జైల్లో ఉన్నప్పటికీ ఈమెకు కోట్ల రూపాయల విలువ చేసే బహుమతులు అందించారని.. సాక్షాలతో సహా అధికారులు సుప్రీంకోర్టుకు సమర్పించడంతో ఈమె పిటిషన్‌ని సుప్రీంకోర్టు కొట్టి వేసింది. మరి ఈ కేసు నుంచి జాక్వెలిన్ అసలు బయట పడుతుందా? లేదా? అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.

# రష్మిక 'ది గర్ల్ ఫ్రెండ్'.. రిలీజ్ ఎప్పుడంటే?




నేషనల్ క్రష్ రష్మిక మందన్న వరుసగా బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంటున్న విషయం తెలిసిందే. అలా సక్సెస్ జోష్‌లో ఉన్న ఆమె.. లేడీ ఓరియెంటెడ్ ప్రాజెక్ట్ ది గర్ల్ ఫ్రెండ్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. దసరా ఫేమ్ కన్నడ యాక్టర్ దీక్షిత్ శెట్టి నటిస్తున్న ఆ సినిమాను రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై ప్రముఖ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ నిర్మిస్తున్న ఆ సినిమాను విభిన్నమైన ప్రేమ కథతో రూపొందిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానున్న సినిమా షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ అయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతుండగా.. మేకర్స్ తాజాగా రిలీజ్ ప్రోమో విడుదల చేశారు. ఓ కేఫ్‌లో రక్షిత్ శెట్టి, రష్మిక ఉన్న సీన్‌తో ప్రోమో స్టార్ట్ అయింది. సర్ ఇది ఒకటే కావాలా రెండూ తెచ్చేమంటారా అని వెయిటర్ అడగ్గా.. వెంటనే దీక్షిత్ శెట్టి రెండూ తెచ్చేయ్ అంటారు. ఆ తర్వాత 8 గంటలకు కల్లా రెడీ ఉండు అంటూ రష్మికతో అనగా.. అందరికీ ఒక టైప్ ఉంటుంది కదా.. నేను నీ టైప్ ఏనా అని అడుగుతుంది. "ఒకరికొకరు కరెక్ట్ అని ఎలా తెలుస్తుంది. ఎప్పుడు తెలుస్తుంది. నేను నీకు కరెక్ట్ అని ఆలోచిస్తున్నా. రకరకాల రీజన్స్‌తో రిలేషన్ షిప్ స్టార్ట్ అవుతుంది. కానీ ఈ క్లారిటీ ఎంతమందికి ఉంది" అని రష్మిక చెబుతుంది. అప్పుడు దీక్షిత్ శెట్టి నీకు ఉందా అని అడగ్గా.. నవంబర్ 7వ తేదీన థియేటర్స్‌కు రండి మాట్లాడుకుందామని అంటోంది. అలా సినిమా రిలీజ్ డేట్ ను నవంబర్ 7వ తేదీ అంటూ రివీల్ చేశారు.

మరో నెల రోజుల్లో మూవీ రిలీజ్ కానుండగా.. ఇప్పుడు గ్లింప్స్‌తో ప్రమోషన్స్ ను స్టార్ట్ చేశారు. అయితే గ్లింప్స్ చివర్లో సినిమాలో కొన్ని కీలకమైన సీన్స్‌ను యాడ్ చేయగా.. అవి ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. మూవీపై ఆసక్తిని రేపుతున్నాయి. అదే సమయంలో గ్లింప్స్‌లో దీక్షిత్ శెట్టి చాలా డీసెంట్‌గా కనిపిం చారు. సెటిల్డ్‌గా యాక్ట్ చేసినట్లు స్పష్టంగా తెలుస్తోంది. రష్మిక మందన్న మరోసారి నటనతో ఆకట్టుకుంటారని అర్థమవు తోంది. తన పాత్రలో ఒదిగిపోయి కనిపిస్తున్నారు. హేషమ్ అబ్దుల్ వాహబ్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పెర్ఫెక్ట్‌గా సెట్ అయింది. ప్రస్తుతం ది గర్ల్ ఫ్రెండ్ మూవీ గ్లింప్స్.. సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అదిరిపోయిందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# హృతిక్ సంగతి సరే..తారక్ సంగతేంటి?




ఇటీవలే భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన వార్ 2 అంచనాలు అందుకోవడంలో విఫలమైన సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్‌తో భారీ కాన్వాస్ పై తెరకెక్కిన సినిమా రికార్డులు సృష్టిస్తుంది అనుకుంటే? ఊహించని ఫలితాలు సాధించింది. తొలి షోతోనే సినిమాకు డిజాస్టర్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద తేలిపోయింది. ఇదే సినిమాతో యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడా బాలీవుడ్ కి పరిచయమయ్యాడు. కానీ వైఫల్యం తారక్ అభిమానుల్ని తీవ్ర నిరాశలోకి నెట్టింది. ఈనేపథ్యంలో తాజాగా సినిమా వైఫల్యంపై హృతిక్ రోషన్ స్పందించారు. కబీర్ పాత్రలో నటించడం తనకెంతో సరదాగా అనిపించిందన్నారు. ప్రాజెక్ట్‌పై పూర్తి అవగాహన ఉండటంతో కష్టమైనా ఇష్టంగా పని చేసానన్నారు. కానీ దేనినైనా తేలిగ్గా తీసుకోవాలన్నారు. నటుడిగా బాధ్యత నూరు శాతం నెరవర్తించడం తప్ప అంతకుమించి తానేం చేయలేనన్నాడు. షూటింగ్ సమయంలో అయాన్ తనని ఎంతో బాగా చూసుకున్నాడని వెల్లడించారు. షూటింగ్‌లో ఎక్కడా రాజీ పడలేదున్నారు. గాయాలు సైతం లెక్క చేయకుండా పని చేసిన చిత్రమిది అన్నారు. ప్రశాంతంగా పనిచేస్తే విజయం దానంతటదే వస్తుందన్నారు. ఈ వ్యాఖ్యలపై తారక్ స్పందన ఏదైనా ఉంటుందా? అన్నది చూడాలి. ఏ నటుడికైనా జయాపజయాలు సహజం. అయితే ఈ సినిమా విషయంలో తారక్ స్పందిస్తాడా? లేదా? అన్నది చూడాలి. బాలీవుడ్‌లో తొలి సినిమా కాబట్టి తప్పక స్పందించే అవకాశం ఉంటుంది. అయితే ఆ ఛాన్స్ ఇప్పుడే తీసుకుంటాడా? అందుకు ఏదైనా సినిమా వేదిక వినియోగించుకుంటాడా? అన్నది చూడాలి. సాధారణంగా తారక్ సినిమా వేదికలపైనే సినిమాల గురించి మాట్లాడుతారు. అది విమర్శ అయినా, ప్రశంస అయినా, అభిమానులకు ఇచ్చే సందేశమైనా సరే సినిమా రిలీజ్‌కు ముందు చేసే ఈవెంట్ల ద్వారానే వెళ్లాలనుకుంటారు.

మరి ఈసారి అంతవరకూ వెయిట్ చేస్తారా? ముందే ముందుకొస్తాడా? అన్నది చూడాలి. ప్రస్తుతం తారక్ హీరోగా డ్రాగన్ అనే పాన్ ఇండియా చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం షూటింగ్‌లోనే తారక్ బిజీగా ఉన్నాడు.

# ఇదే లాస్టా? ఈ స్పీడేంటి అనిల్?



టాలీవుడ్‌లో రాజమౌళి తర్వాత అపజయమెరుగని డైరెక్టర్‌గా పేరు సంపాదించుకున్నారు అనిల్ రావిపూడి. అందుకే ఆయన్ని అందరూ టాలీవుడ్ హిట్ మెషీన్ అని పిలుస్తుంటారు. అనిల్ కెరీర్లో ఇప్పటివరకు చేసిన ప్రతీ సినిమా ఒకదాన్ని మించి మరొకటి హిట్టవగా, అతన్నుంచి ఆఖరిగా వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా రీజనల్ బ్లాక్ బస్టర్‌గా రికార్డు సృష్టించింది.

అనిల్ ఫాస్ట్ తట్టుకోవడం కష్టమే! తన ప్రతీ సినిమాతో ఆడియన్స్‌ను కడుపుబ్బా నవ్వించే అనిల్ రావిపూడి, సినిమా తీయడంలో చాలా ఫాస్ట్‌గా ఉంటారు. పూరీ జగన్నాథ్ ఎలాగైతే త్వరగా సినిమాలను పూర్తి చేస్తారో, అనిల్ కూడా అంతే వేగంగా సినిమాలను పూర్తి చేస్తుంటారు. ప్రీ ప్రొడక్షన్ లోనే అన్నీ జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవడం వల్ల షూటింగ్‌కు వెళ్లాక పెద్దగా టైమ్ తీసుకోకుండా చెప్పిన దానికంటే ముందే షూటింగ్‌ను ఫినిష్ చేస్తారు అనిల్. ఇక అసలు విషయానికొస్తే సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి, టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవితో మన శంకరవరప్రసాద్ గారు అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఉగాదికి సినిమాను లాంచ్ చేసిన అనిల్, ఈ సినిమాను జెట్ స్పీడులో పరుగులు పెట్టిస్తున్నారు. అందులో భాగంగానే ఇప్పటికే పలు షెడ్యూళ్ల షూటింగ్‌ను పూర్తి చేశారు అనిల్. ఇకపోతే ఈ సినిమాకు సంబంధించిన కొత్త షెడ్యూల్ అక్టోబర్ 6 నుంచి మొదలు కానుందని తెలుస్తోంది. సినిమాలోని అన్ని షెడ్యూల్స్‌లో ఇదే పెద్ద షెడ్యూల్ అని, ఇందులోనే చిరంజీవి, వెంకటేష్ పై సన్నివేశాలను కూడా తెరకెక్కించనున్నారని సమాచారం. అక్టోబర్ 20 నుంచి మన శంకరవరప్రసాద్ గారు షూటింగ్‌లో వెంకటేష్ జాయిన్ కానున్నారని, ఈ షెడ్యూల్ తో ఆల్మోస్ట్ సినిమా షూటింగ్ మొత్తం పూర్తి కానుందని తెలుస్తోంది. లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, రీసెంట్‌గా రిలీజైన ఫస్ట్ సింగిల్ మీసాల పిల్ల ప్రోమోకు ఆడియన్స్ నుంచి భారీ రెస్పాన్స్ వస్తోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి మన శంకరవరప్రసాద్ గారు ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కూటమి ప్రభుత్వం అన్నదాతలకు ఎప్పుడూ అండగా ఉంటుంది : ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ







**సూళ్లూరుపేట (తడ), (రాజధాని వార్తలు):** కూటమి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎప్పుడూ అన్నదాతలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల. విజయశ్రీ సూచించారు. శుక్రవారం తడ మండల ప్రాథమిక వ్యవసాయ శాఖ చైర్మన్, డైరెక్టర్‌ల ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే విజయశ్రీ, పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యంలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ నాయకునిగా పార్టీలో కీలక పాత్ర వహించి, తడ సొసైటీ ప్రెసిడెంట్‌గా పని చేసిన వేనాటి పరంధామ రెడ్డి తనయుడు వేనాటి శ్రీకాంత్ రెడ్డికే సొసైటీ చైర్మన్ పదవి ఇవ్వడం ఆనందదాయకమన్నారు. తండ్రి బాటలోనే తనయుడు కూడా పనిచేసి రైతులతో మమేకమై వారికి అవసరమైన సేవలు అందించి, ఉత్తమ సొసైటీ చైర్మన్‌గా గుర్తింపు పొందాలని కోరారు. అదేవిధంగా పార్టీ విజయానికి కృషి చేస్తున్న ఏ నాయకుని మేలు మరిచిపోమని, వారికి పార్టీలో సుస్థిర స్థానం ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులు పక్షపాతిగా పాలన సాగిస్తున్న సంగతి గుర్తు చేశారు. సూపర్ జిఎస్టి పేరుతో వ్యవసాయ పరికరాలు, పనిముట్లు, పెస్టిసైడ్స్ ధరలు భారీగా తగ్గిన విషయం గుర్తు చేశారు. ఖరీఫ్, రబీ సీజన్లో యూరియా కొరత రాకుండా అవసరమైన మేర సరఫరా చేస్తామని వెల్లడించారు. తడ మండలానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాధా న్యతనిస్తూ, రాష్ట్రస్థాయి ఎన్నో పదవులను పార్టీ నాయకులు ఇచ్చిన విషయం గుర్తు చేశారు. అందుకు తగ్గట్టుగా రాబోవు ఎన్నికల్లో నూటికి 100% శాతం మన పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని చెప్పారు. అదేవిధంగా తడ మండలానికి సాగు నీరు అందించే తెలుగు గంగ కాలువ 8-బి, 9 బ్రాంచి కాలువలను పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామని ఆమె ఇచ్చారు. నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పలు పర్యాయాలు పాలన సాగించిన ఏ ప్రభుత్వ అధికారి, ప్రజా ప్రతినిధులు జైలుకు పోయిన నిదర్శనాలు లేవని, అయితే ఒకే పర్యాయం ముఖ్యమంత్రి పాలన చేపట్టిన వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన పుణ్యమంటూ ఎన్నో అవినీతి అక్రమాల కేసుల్లో అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు జైలుకు వెళ్లిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డిదేనని తెలియజేశారు. సొసైటీ చైర్మన్ వేనాటి శ్రీకాంత్ రెడ్డి మంచి పాలన అందించి, ఉత్తమ సొసైటీగా గుర్తింపు తీసుకురావాలని తెలుపుతూ, చిన్న వయసులోనే రాజకీయ పదవి పొందడం ఆయన తండ్రి పరంధామ రెడ్డి ఆనాడు చేసిన పార్టీ సేవలకు గుర్తుగా చైర్మన్ పదవిని కేటాయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మిక ఉంచి, మా తండ్రి ఆనాడు చేసిన పార్టీ సేవలకు పూర్తిగా నాకు అప్పగించిన పనిని నిస్వార్థంగా, నిజాయితీగా రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే విజయశ్రీ, పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం లకు రుణపడి ఉంటానని వెల్లడించారు. సొసైటీ చైర్మన్‌గా వేనాటి శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్లుగా, టి.రవి, సెల్వ్యా, సుధాకర్ ప్రమాణం చేశారు. అనంతరం సమావేశానికి హాజరైన వక్తలు పలు విలువైన సందేశాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు సుధాకర్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ కామిరెడ్డి, మురళి రెడ్డి, చిల్లకూరు సొసైటీ ప్రెసిడెంట్ కెవి నాయుడు, సులూరుపేట పిఎసిఎస్ చైర్మన్ కిషోర్, జడ్పిటిసి హిందు మతి, బెస్ట్ కార్పొరేషన్ డైరెక్టర్, మండల బిజెపి అధ్యక్షుడు తేజ రెడ్డి, సెల్వం, వి చంద్రయ్య, టిడిపి నాయకులు వేనాటి రాజారెడ్డి, వేనాటి జనార్దన్ రెడ్డి, అభిమానులు, కార్యకర్తల మధ్య ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. గజమాలలు, శాలువాలతో చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు.

# కాకినాడ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా బాలకుమార్ ఏకగ్రీవం



**కాకినాడ, (రాజధాని వార్తలు):** ప్రెస్ క్లబ్ ఆఫ్ కాకినాడ నూతన అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ మోర్త బాలకుమార్‌ను నియమిస్తూ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు గురువారం నిర్ణయం తీసుకున్నారు. కార్యనిర్వాహక కార్యదర్శి ఈశ్వర ప్రసాద్ అధ్యక్షతన, ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మాణించింది. ఇప్పటి వరకూ అధ్యక్షుడిగా కొనసాగిన పీతల అచ్యుత రామారావు నాలుగు సంవత్సరాలుగా ప్రెసిడెంట్‌గా కొనసాగుతూ జనరల్ బాడీ సమావేశం గాని, క్లబ్బును ముందుకు తీసుకెళ్లే విధంగా కొత్తవారిని ప్రోత్సహించడం గాని లేకపోవడం, ఇతర కారణాలను ఎత్తిచూపుతూ అధ్యక్షుడిగా ఉన్న రామారావును తొలగించి, నూతన అధ్యక్షుడిగా యువకుడు (జర్నలిస్ట్) మోర్త బాల కుమార్‌ను నియమిస్తూ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు 16 మంది అధికారికంగా ప్రకటించారు. అనంతరం విజయదశమి సందర్భంగా క్లబ్బు సభ్యులకు, కార్యనిర్వాహణ కమిటీకి బాలకుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గురువారం జరిగిన కమిటీ తీర్మానానికి సభ్యులు 20 మంది సభ్యులకు గాను 16 మంది అధ్యక్షుడిగా బాల కుమార్ (బాల) ను ఏకగ్రీవం చేశారు. క్లబ్ సభ్యుల 2025 సభ్యత్వ కొనసాగింపు, నూతన సభ్యత్వాలు జారీ, ప్రెస్ క్లబ్ అభివృద్ధి, సంక్షేమం తదితర అంశాలపై చర్చించినట్లు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బాలకుమార్ మాట్లాడుతూ ముందుగా సీనియర్ జర్నలిస్టు మధుసూదన్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. మధుసూదన్ రావుని కాకినాడ ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారుడిగా ఉండాలని ఆహ్వానం మేరకు. ఆయన ఒప్పుకోవడం పట్ల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఆధ్వర్యంలో నడుస్తూ ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమం, అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా కీలక భూమిక పోషిస్తు పాత్రికేయ వృత్తికి గౌరవం చేకూర్చేందుకు పాటుపడతానన్నారు. క్లబ్ సభ్యుల యొక్క పిల్లల విద్యాభ్యాసం, ఇళ్ల స్థలాల మంజూరు, ఆరోగ్య భీమా, పథకాలకోసం శక్తివంచన లేకుండా కృషి చేసి, ఆర్థికంగా సతమతమవుతున్న జర్నలిస్ట్ కుటుంబాలకు ప్రెస్ క్లబ్ సభ్యుల సహకారంతో అండగా ఉండేందుకు కృషి చేస్తానని కమిటీ ముందు హామీ ఇచ్చారు.


# పట్టాలు దాటుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట రైల్వే స్టేషన్‌లో పట్టాలు దాటుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. పట్టాల మధ్యలో రెండు బాగాలుగా ఉన్న పురుషుని మృతదేహాన్ని జిఆర్పీ పోలీసులు శుక్రవారం కనుగొన్నాడు. మృతుని వయసు 40 - 45 సంవత్సరాలు ఉం టుందని రైల్వే పోలీసులు తెలిపారు. మధ్యాహ్నం రైలు పట్టాలు దాటేందుకు ప్రయత్నించగా సింహాద్రి ఎక్స్ప్రెస్ రైలు ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. మృతుడు బిస్కెట్ రంగు చొక్కా, మెడలో కాషాయ రంగు రుమాలు మృతుడు ధరించి ఉన్నాడు. మృతుని సంబంధికులు ఎవరైనా ఉంటే సామర్లకోట జి ఆర్పీ స్టేషన్లో సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో ఐదు పాడి గేదెలు మృతి





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండలంలోని చిట్టియివలస గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం విద్యుదాఘాతానికి గురై 5 గేదెలు మృతి చెందాయి. గ్రామంలోని లెంక శ్రీనివాస్ గేదెలను మేత కోసం పొలాలకు తోలుకొని వెళ్లారు. అక్కడ తెగిపడి ఉన్న హెచ్.టి వైర్లను తాకడంతో గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి.
వాయుగుండం కారణంగా గురువారం మధ్యాహ్నం వీచిన గాలులకు వైర్లు తెగిపడి ఉండవచ్చని స్థానికులు తెలిపారు. గేదెల మృతితో సుమారు 4 లక్షల ఆస్తి నష్టం సంభవించినట్లు భాధితుడు వాపోయాడు.

# వైభవంగా ఏకాదశి పూజలు - భక్తులతో కిటకిటలాడిన విష్ణు దేవాలయం





**మనుబోలు, (రాజధాని వార్తలు):** మనుబోలు స్థానిక విష్ణు దేవాలయంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్వామివార్లకు ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు హనుమాచార్యులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వార్లకు వేకుజామున సుప్రభాత సేవ నిర్వహించి వేదమంత్రాలతో సాంప్రదాయ బద్ధంగా శాస్రోక్తకంగా పంచామృత అభిషేకాలను నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను నూతన వస్త్రాలతో పూలతో ప్రత్యేకంగా అలంకరించి మంగళ హారతులు పూజలు నిర్వహించారు . మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పూజలను తిలకించి తమ మొక్కులను తీర్చుకున్నారు. మధ్యాహ్నం భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ఉభయ దాతలుగా వేమూరు శ్రీనివాసులు రెడ్డి-సుజన దంపతులు వ్యవహరించారు.

# భూములు కోల్పోయిన వారికి చెక్కులు పంపిణీ చేసిన సోమిరెడ్డి





**మనుబోలు, (రాజధాని వార్తలు):** మనుబోలు చెర్లోపల్లి మార్గంలో నిర్మించే ఆర్ ఓ ఆర్ వంతెన కోసం నాలుగు ఎకరాల నాలుగు సెంట్ల భూమిని సేకరించమని సర్వేపల్లి సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ఇందులో భూమి కోల్పోయిన వారికి మనుబోలు రెవెన్యూ కార్యాలయం వద్ద పరిహారం చెక్కులను అందజేశారు. భూములు కోల్పోయిన వారికి కోటి 15 లక్షల 67 వేల రూపాయలు అందజేశామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 2500 మంది గిరిజనులకు ఆధార్ కార్డులను తీయించామన్నారు. త్వరలోనే వీరందరికీ రేషన్ కార్డులు కూడా వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. జగన్ ప్రభుత్వం వాహన మిత్ర కింద పదివేల రూపాయలు అందజేస్తే కూటమి ప్రభుత్వం 15000 అందజేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి వాహన మిత్ర అందేలా చూస్తామన్నారు. గిరిజన సంక్షేమానికి అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య గాలి రామకృష్ణారెడ్డి పచ్చిపాల రామిరెడ్డి, రాయిపాటి కిరణ్ కుమార్,సాని వెంకటరమణయ్య శివుడు రాజా గౌడ్ ఎంట్రపల్లి మహేంద్ర యారసి శివలక్ష్మి నూనె లక్ష్మయ్య దండు చంద్రశేఖర్ రెడ్డి వెందోటి భాస్కర్ రెడ్డి తిక్కవరపు శ్రీధర్ రెడ్డి మురళి నాయుడు, దామెదర్ రెడ్డి, మైనార్టీ నాయకుడు అమీర్ భాష బండికట్టు రవీంద్ర, బిజెపి నాయకులు మైనారిటీ నాయకుడు అల్లా బాషా, ఏయంసి డైరెక్ట్ బోలా శ్రీను, జనసేన నాయకులు మహేష్ తాసిల్దార్ రమాదేవి ఎంపీడీవో జలజాక్షి డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్ కుమార్ ఆర్ఐ అరుణ్ తేజ్ అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వలసపాకలో సూపర్ జి.ఎస్.టి, సూపర్ "సేవింగ్స్"పై అవగాహన కార్యక్రమం





**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం వలసపాకల గ్రామ పంచాయతీ పరిధిలో 'సూపర్ జి.ఎస్.టి, సూపర్ సేవింగ్స్' పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాల్గొన్న మండల అభివృద్ధి అధికారి సలాది వెంకట శ్రీనివాసరావు స్థానిక ప్రజలకు సర్వీస్ టాక్స్ తగ్గటం వలన, నిత్యవసర వస్తువులు ధరలు తగ్గాయని ప్రజల వాటిని గమనించాలని తెలిపారు. ఇంటి పన్నులను స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా ఆన్లైన్లో సులభంగా చెల్లించే విధానం గురించి వివరాలు అందజేశారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం వల్ల శుభ్రత పాటించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు దోహదం అవుతుందని ఆయన చెప్పారు.
ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చెక్కపల్లి పవన్ కుమార్, గ్రామ సర్పంచ్ వాసంశెట్టి రామారావు, వాసంశెట్టి వెంకటరమణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోడూరు కమలాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## - మున్సిపల్ చైర్పర్సన్ మోర్ల సుప్రజ మురళి దంపతులు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని కమలాకర్ రెడ్డి నివాసంలో నిర్వహించిన ఆయన జన్మదిన సంబరాలలో బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి పాల్గొని ఘనంగా సత్కరించి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కమలాకర్ రెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.

# కోడూరు కమలాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## - టిడిపి బీసీ సెల్ నాయకులు మారుబోయిన జనార్ధన్ గౌడ్





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని కమలాకర్ రెడ్డి నివాసంలో నిర్వహించిన ఆయన జన్మదిన సంబరాలలో ఇందుకూరుపేట మండలం గంగపట్నం బీసీ సెల్ నాయకులు మారుబోయిన జనార్దన్ గౌడ్ పాల్గొని ఘనంగా సత్కరించి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కమలాకర్ రెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.

# మెప్మాకు స్వచ్ఛ ఆంధ్రలో అరుదైన గౌరవం : మెప్మా ఐబి అంకయ్య



**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని మెప్మాకు స్వచ్ఛ ఆంధ్రలో అరుదైన గౌరవం దక్కింది. మెప్మాలోని నాలుగవ సమైక్యలో టెర్రర్ గార్డెన్స్ ఏర్పాటు చేసి వివిధ రకాల కూరగాయలు. పూలు సాగు చేయడంతో ఈ స్థానం దక్కిందని మెప్మా ఐబి అంకయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల స్వచ్ఛంద అధికారులు వీటిని పరిశీలించి రాష్ట్ర స్థాయి అధికారులకు నివేదిక అందిం చారు. రాష్ట్రస్థాయిలో జరిగిన ఎంపికలలో బుచ్చి మెప్మా పేరు ఉండడం సంతోషంగా ఉందన్నారు. టెర్రర్ గార్డెన్స్ పై పొదుపు సంఘాలలోని మహిళలను ప్రోత్సహించిన ఆర్ పి షబ్నంను అభినందించారు.

# న్యాయం చెయ్యాలంటూ బ్లూ ఓషన్ వద్ద ధర్నా

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలం జి జి.రాగంపేట గ్రామంలో ఉన్న బ్లూ ఓషన్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద రాగంపేట ప్రజలు బాధితురాలతో ధర్నా చేపట్టారు. ఇటీవల కొంతకాలం క్రితం బ్లూ ఓషన్ బయోటెక్ పరిశ్రమలో పనిచేస్తున్న లొల్ల దుర్గమ్మ (50) అనే మహిళ గత నెల ఏడో తేదీన విధుల్లో ఉండగా ప్రమాదానికి గురైంది. నిర్లక్ష్య వైఖరితో ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ కారణంగా జరిగిన ప్రమాదంలో దుర్గమ్మ రెండు కాళ్లు ప్రమాదానికి గురయ్యాయి. గాయాలయ్యాయి. దానితో ఫ్యాక్టరీ యాజమాన్యం ఆసుపత్రికి తీసుకెళ్లి ఆమెను చేర్పించి ఆపై తమకు ఏమీ తెలియనట్టు వ్యవహరించి బాధితురాల్ని కనీసం పట్టించుకోకపోవడం మానేశారని బంధువులు ధర్నాకు దిగారు. భాదితురాలు కష్టపడితేనే గాని కుటుంబం నెట్టుకెళ్లే పరిస్థితి లేదని, ఈ పరిస్థితిలో తను ఎటువంటి పని



చేయలేని పరిస్థితిలో దీనస్థితిలో ఉండటంతో గ్రామస్తులు పలువురు స్వచ్ఛందంగా తరలి వచ్చి భాధితురాలికి మద్దతుగా బ్లూ ఓషన్ బయోటెక్ ఫ్యాక్టరీ ముందు ధర్నా నిర్వహించారు. భాధితురాలి కుటుంబానికి న్యాయం చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో గ్రామ సర్పంచి శేఖర్‌బాబు, గ్రామ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో ఘనంగా జరిగిన కోడూరు కమలాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని కమలాకర్ రెడ్డి నివాసంలో నిర్వహించిన ఆయన జన్మదిన సంబరాలలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కోవూరు, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు హాజరై కమలాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కమలాకర్ రెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆశీర్వదించారు.

# కోడూరు కమలాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు : వార్డు టిడిపి ఇంచార్జ్ మల్లి రమాదేవి

**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** బుచ్చిరెడ్డిపాళెం పట్టణం లోని కట్టుబడి పాలెం గ్రామంలో ఒకటో వార్డు టీడీపీ ఇన్చార్జ్ మల్లీ రమాదేవి, మల్లీ రోశయ్య ఆధ్వర్యంలో టిడిపి నేత కోడూరు కమలాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు రోహిత్ మాట్లాడుతూ అపార రాజకీయ అనుభవం కలిగిన కోడూరు కమలాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. మంచి మనసున్న వ్యక్తిని బుచ్చిరెడ్డిపాలెం మండల ఇన్చార్జిగా నియమించినఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తమ గ్రామ అభివృద్ధికి ఆయన నిరంతరం సహకరిస్తున్నారని కొనియాడారు. ఈ



కార్యక్రమంలో టిడిపి నాయకులు, రవి, సురేష్, శారద, వెంకటరమణమ్మ, జ్యోతి, శిరీష, ప్రమీల, చిరంజీవి, కల్పన, నాగేశ్వరమ్మ, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ విజేత రాజరాజేశ్వరిదేవి : పీఠాధిపతులు శ్రీ రాజేశ్వర నందన స్వామి



**సంగం, (రాజధాని వార్తలు):** సంగం తిరుమన కొండ శ్రీరాజరాజేశ్వరి దేవిజ్ఞాన పీఠంనందు శ్రీదేవి నవరాత్రులు సందర్భముగా 45 రోజులువిశ్వశాంతికి శ్రీలలితా రుద్రయజ్ఞం ఈదిశ విజయదశమి రోజు వైభవంగా భక్తి పూర్వకంగా 11 వరోజు నిర్మించినట్లు పీఠాధిపతులు శ్రీ రాజరాజేశ్వర నంద స్వామి పేర్కొన్నారు. విశ్వేశ్వర స్వామి అమ్మవార్లకు ప్రతికపూజు నిర్వహించి యజ్ఞం నిర్వహించారు. పిఠాధిపతులు శ్రీ రాజ రాజేశ్వర నంద స్వామి, ఈ సందర్భమున భక్తులను ఉద్దేశించి ఉద్మ అనుగ్రహభాషణ చేసినారు. ఆదిదంపతులు సంతానమే ఈ సృష్టిలో 84 లక్షల జీవరాసులు. ప్రతియుగంలో దేవరాక్షస యుద్ధములో రాక్షస సంహారం అమ్మవారి చేత చేయించినారు పరమేశ్వరుడు. ప్రపంచములో స్త్రీ శక్తిని గౌరవించి పై చేయి గావించిన విశ్వేశ్వరుడు సమాజానికి మార్గ దర్శనం చేసినారు. సర్వత్రా ఆది పరాశక్తి స్త్రీ మూర్తులతో నిండి ఉన్నదని ప్రతి కార్యక్రమములో స్త్రీలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ సమాజములో ధర్మ సంస్థాపనంలో భగవంతుడుతో సమానంగా పార్వతిదేవి కృషి ఉందని అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లేనని శ్రీ రాజరాజేశ్వరానంద స్వామి వివరించినారు.

# మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

## - బుచ్చిరెడ్డిపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిషోర్

**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** జాతిపిత మహాత్మా గాంధీ 157 జయంతి సందర్భంగా ఏఐసిసి పిలుపు మేరకు పీసీసీ పిలుపు మేరకు నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆదేశాలతో కోవూరు నియోజక వర్గ ఇన్చార్జి యేటూరి శ్రీనివాసులు రెడ్డి, సూచన మేరకు బుచ్చిరెడ్డిపాలెం లోని రాజ్ కిషోర్ థియేటర్ సెంటర్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారికి కూడా ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం 550 మందికి పైగా అల్పాహార వితరణ చేయడం నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చి రెడ్డి పాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిషోర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహం అనే రెండు ఆయుధాలతో భారత స్వాతంత్ర ఉద్యమాన్ని నవ పంథాలోకి తీసుకెళ్లిన మహోన్నతుడు, పల్లెలే దేశాభివృద్ధికి పట్టుకొమ్మలని ప్రవచించిన దార్శినికుడు, నిరాడంబరత, నిజాయితీ, మానవత ఆభరణాలుగా జీవితాంతం నడిచిన త్యాగమూర్తి, జాతిపిత మహాత్మా గాంధీ గురించి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ పచ్చ మధు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ చేయడం, ఆనవాయితి



మారింది అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ పచ్చ మధు మరియు జిల్లా నాయకులు దాసరి హజరత్, మైనార్టీ అధ్యక్షులు బషీర్, బెల్లంకొండ మల్లి, రాజా మల్లికార్జున, దార్ల రామయ్య పాల్గొన్నారు.

# శిరసనంబేడులో గ్రామస్థాయి టిడిపి కార్యాలయం ప్రారంభం






**పెళ్లకూరు, (రాజధాని వార్తలు):** పెళ్లకూరు మండల పరిధిలోని శిరసనంబేడు గ్రామంలో గురువారం ఆ గ్రామ టిడిపి నాయకులు నూతన పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గ్రామ పంచాయితీలో ఉన్న తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభిప్రాయాల సేకరణ, పార్టీ విషయాలపై చర్చించేందుకు ఈ కార్యాలయం దోహదపడుతుందని అన్నారు. మండల పార్టీ కన్వీనర్ సంచి. కృష్ణయ్య చేతుల మీదుగా, పార్టీ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు ప్రసాద్ నాయుడు పాల్గొన్నారు. గ్రామ నాయకులైన వేలూరు రమేష్ రెడ్డి, మల్లు. ప్రసాద్, కాంద్ర రమణయ్య, శిరసనం భేటీ .సుందర్ రామిరెడ్డి, గుంటపూడి రమణయ్య,గడ్డం పోలిరెడ్డి, డి.సుమన్, పి శ్రీనివాసులు, మల్లు కృష్ణయ్య, కామరెడ్డి కేశవరెడ్డి, గుంటపూడి కిష్టయ్య, ఎప్పటినుండో ఏర్పాటు చేయాలనుకున్న పార్టీ కార్యాలయం విజయదశమినాడు ప్రారంభించడం అన్నింటికీ విజయానికి చిహ్నామేనని అభిప్రాయాలు వెల్లడించారు. పార్టీ అధ్యక్షుడు సంచి కృష్ణయ్య మాట్లాడుతూ మంచి ఆలోచన విధానం, పార్టీ కార్యాలయం ప్రారంభించడం అందరూ ఓ చోట చేరుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. దేశ ప్రధాని మోడీ, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నేత మంత్రి నారా లోకేష్ బాబు ఆలోచన విధానంలో మనం ముందుకు పోవాలన్నారు. అదేవిధంగా మన మహిళా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం అడుగుజాడల్లోనే, వారి ఆలోచన విధానాలతో మన పార్టీ బలోపేతం చేయడంతో పాటు, రాబోవు ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
# 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996


## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్లు 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మీ సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# దుర్గమ్మ @ 15 లక్షల మంది

## - ఇంద్రకీలాద్రికి రికార్డు స్థాయిలో భక్తుల రాక
## - గతేడాది కంటే 15 శాతం పెరిగిన భక్తులు



**విజయవాడ, (రాజధాని వార్తలు):** విజయవాడ ఇంద్రకీలాద్రిపై నిర్వహించిన దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు ఈ ఏడాది భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉత్సవాల ప్రారంభం రోజు నుంచి విజయదశమి వరకు రికార్డు స్థాయిలో భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నారు. గత ఏడాది కంటే ఈసారి 15 శాతం ఎక్కువగా భక్తులు వచ్చారు. ఇంద్రకీలాద్రిపై సెప్టెంబరు 22 నుంచి ఈ నెల 2 వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. గతేడాది దాదాపు 13 లక్షల మంది భక్తులు రాగా.. ఈ ఏడాది శుక్రవారం సాయంత్రం వరకు 15,03,487 మంది అమ్మవారిని దర్శించున్నారు. ఇంకా ఏపీ, తెలంగాణతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో భవానీ మాల ధరించిన భక్తులు ఇంద్రకీలాద్రికి భారీగా చేరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మొత్తం భక్తుల రాక సంఖ్య అధికారులు వేసుకున్న అంచనాలకు తగ్గట్టుగానే 20 లక్షలకు చేరుకునే సూచనలు కనిపిస్తున్నాయి. విజయదశమి రోజున అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వగా.. శుక్రవారం ఈ అలంకారం లోనే ఉన్నారు.

# ఇంద్రకీలాద్రికి తరలి వస్తున్న భవానీలు



**విజయవాడ, (రాజధాని వార్తలు):** ప్రసిద్ధి పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ముగిసాయి. అయినప్పటికీ భవానీ భక్తుల రద్దీ ఇంకా ఉంది. భవానీల తాకిడి అధికంగా ఉండటంతో కొండపైకి ఏ వాహనాన్ని పోలీసులు అనుమితించడం లేదు. వీఎంసీ వద్ద హోల్డింగ్ పాయింట్లు చేసి భక్తులను నిలిపి కొంత కొంత మందిగా వదులుతున్నారు. గేటు తీయగానే పరిగెత్తుకుంటూ వస్తున్నారు భవానీలు. ఊహించని రీతిలో భవానీ భక్తులు అమ్మ ఆలయానికి తరలివస్తున్నారు. ఆదివారం కావడంతో తండోపతండాలుగా భవానీలు ఇంద్రకీలాద్రికి వస్తున్నారు. జై దుర్గా జై జై దుర్గా నామస్మరణతో ఇంద్రకీలాద్రి మారుమోగుతోంది. ఉత్సవాలు విజయవంతంగా ముగియడంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సీఏ గురు ప్రకాష్ మాట్లాడుతూ.. 11 రోజుల పాటు దసరా నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరిగాయన్నారు. నవరాత్రి ఉత్సవాలు ఆఖరి రోజు అమ్మవారి పుట్టిల్లుగా భావించి పోలీస్ స్టేషన్‌కు రావడం ఆనవాయితీ అని తెలిపారు. అమ్మవారికి జరిపించవలసిన పూజా కార్యక్రమాలు జరిపించి తిరిగి అమ్మవారిని ఎద స్థానానికి పంపించేస్తామని చెప్పారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సీఏగా పని చేయడం తన పూర్వజన్మ సుకృతమని.. ఎంతో అదృష్టం చేసుకుంటే గాని ఇలాంటి భాగ్యం ఎవరికో గాని దక్కదని చెప్పారు. అమ్మవారిని తమ పోలీస్ స్టేషన్‌లో ప్రతిష్టాపన చేసి పూర్ణాహుతితో ఈ కార్యక్రమాన్ని ఈరోజు ముగించామన్నారు. 15 రోజుల పాటు 4500 మంది పోలీసులు నిర్విఘ్నంగా విధులు నిర్వహించారన్నారు. వీకెండ్స్ కావడంతో భవానిలో తాకిడి ఎక్కువగా ఉండడంతో 4500 మంది పోలీసులు మరో మూడు రోజులు పాటు విధులు నిర్వహించనున్నారని సీఏ గురు ప్రకాష్ పేర్కొన్నారు.

# దసరా కానుకగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం



**రాజమండ్రి, (రాజధాని వార్తలు):** రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాజమండ్రి కంబాల చెరువు చిరంజీవి బస్టాండ్ దగ్గర ఆటో డ్రైవర్లతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి మంత్రి నిమ్మల రామానాయుడు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆటో డ్రైవర్లు చేపట్టిన ర్యాలీలో మంత్రి కూడా ఆటో నడిపారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం దసరా కానుకగా ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ఇచ్చిందన్నారు. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.15 వేలు అందిస్తున్నామని చెప్పారు. అర్హులైన డ్రైవర్లందరికీ ఏడాదికి 15వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.90 లక్షల మంది డ్రైవర్ల ఖాతాల్లో నేరుగా రూ. 436 కోట్లు జమ అయ్యాయి. గత వైసీపీ ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇస్తే, కూటమి ప్రభుత్వం 50 శాతం పెంచి రూ.15 వేలు అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.1,000 కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతులు చేపట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేసిందని చెప్పారు. పాతవాహనాలపై గత ప్రభుత్వంలో 20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్‌ను కుదించి, రూ.3 వేలకు తగ్గించి వాహనదారులకు కూటమి ప్రభుత్వం ప్రయోజనం చేకూర్చిందని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో 11,915 మంది వాహనదారులకు గానూ రూ 17.87 కోట్లు అందిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# కోచింగ్ సెంటర్‌లో పేలుడు.. ఇద్దరు మృతి



**ఫరూఖాబాద్:** ఉత్తరప్రదేశ్‌లోని ఫరూఖాబాద్‌లో శనివారంనాడు మధ్యాహ్నం భారీ పేలుడు ఘటన చోటు చేసుకుంది. ఒక కోచింగ్ సెంటర్‌లో జరిగిన పేలుడులో ఇద్దరు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. మూడు అగ్నిమాపక శకటాలు, అంబెలెన్స్ హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నాయి. క్షతగాత్రులను లోహియా జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. 'ది సన్ క్లాసెస్ లైబ్రరీ' కోచింగ్ సెంటర్ గ్రౌండ్ ఫ్లోర్‌లో పేలుడు సంభవించింది. పేలుడులో పలువురు పిల్లలు గాయపడ్డారు. ఐదుగురు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించగా వారిలో ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. పేలుడు ఘటన తెలిసిన వెంటనే భారీగా పోలీసు బలగాలను ఆ ప్రాంతంలో మోహరించారు. పేలుడుకు కారణాలపై విచారణ జరుపుతున్నారు.

**సీఎం ఆదేశాలు**

పేలుడు సమాచారంపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తక్షణం స్పందించారు. ఘటనా స్థలికి వెళ్లి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan